# భారత రాజకీయ వ్యవస్థ

## భారత రాజ్యాంగ పరిషత్ - ముఖ్యాంశాలు

| | |
|---|---|
| రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుకి సిఫార్స్ చేసింది : | కేబినెట్ మిషన్ ప్లాన్ |
| రాజ్యాంగ పరిషత్‌కి ఎన్నికలు జరిగింది : | 1946 జులై, ఆగస్టులో |
| రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్య : | 389 |
| మొత్తం సభ్యులలో బ్రిటీష్ ఇండియా నుండి ఎంపికైంది : | 292 |
| రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ సాధించిన స్థానాలు : | 208 |
| దేశ విభజన వల్ల తగ్గించబడిన రాజ్యాంగ పరిషత్ మొత్తం సభ్యుల సంఖ్య : | 299 |
| రాజ్యాంగ పరిషత్‌లో నామినేటెడ్ సభ్యుల సంఖ్య నియమించింది : | (14) |
| రాజ్యాంగ పరిషత్ కార్యదర్శి : | హెచ్.వి.ఆర్. అయ్యంగార్ |
| రాజ్యాంగపరిషత్ మొదటి సమావేశం జరిగింది : | 1946 డిసెంబర్ 9 |
| రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య : | 207 |
| రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక అధ్యక్ష, ఉపాధ్యక్షులు : | సచ్చిదానంద సిన్హా, ఫ్రాంక్ ఆంథోని |
| రాజ్యాంగపరిషత్ శాశ్వత అధ్యక్షుడు : | ఆర్. రాజేంద్ర ప్రసాద్ |
| రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షులు : | హెచ్.సి. ముఖర్జీ, వి.టి. కృష్ణమాచారి |
| రాజ్యాంగపరిషత్ ముఖ్య సలహాదారు : | బెనగల్ నరసింగరావు |
| రాజ్యాంగ పరిషత్‌లో నెహ్రూ ఆశయాల తీర్మానాన్ని ప్రవేశపెట్టింది: | 1946 డిసెంబర్ 13 |
| ఆశయాల తీర్మానాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది : | 1947 జనవరి 22 |
| రాజ్యాంగ పరపత్‌చే ఏర్పాటు చేయబడిన మొత్తం కమిటీలు: | 22 |
| రాజ్యాంగ ముసాయిదా కమిటి ఏర్పాటు చేయబడింది : | 1947 ఆగస్టు 29 |
| రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు : | బి. ఆర్. అంబేద్కర్ |
| రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది: | 1949 నవంబర్ 26 |
| రాజ్యాంగ రూపకల్పనకి పట్టిన సమయం : | 2 సం. 11 నెలలు 18 రోజులు |
| రాజ్యాంగ పరిషత్ చిట్టచివరి సమావేశం జరిగింది: | 1950 జనవరి 24 |
| భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది : | 1950 జనవరి 26 |
| భారత రాజ్యాంగ పరిషత్ చిహ్నం : | ఏనుగు |
| భారతదేశం కామన్వెల్త్‌లో సభ్యత్వాన్ని తీసుకుంది: | 1949 మేలో |
| రాజ్యాంగపరిషత్ జాతీయగీతాన్ని ఆమోదించింది: | 1950 జనవరి 24 |
| రాజ్యాంగ పరిషత్ జాతీయ జెండాను ఆమోదించింది : | 1947 జులై 22 |
| రాజ్యాంగ నిర్మాణానికి అయినమొత్తం ఖర్చు : | 64లక్షలు |
| భారత రాజ్యాంగాన్ని న్యాయవాదుల స్వర్గంగా అభివర్ణించింది : | ఐవర్ జెన్నింగ్స్ |
| రాజ్యాంగ పరిషత్ కమిటీలలో అతి పెద్దది: | సలహా సంఘము |
| ప్రాథమిక హక్కుల సలహా సంఘం కమిటీ చైర్మన్ : | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| ప్రాథమిక హక్కుల ఉప కమిటీ చైర్మన్ : | జె.బి. కృపలాని |
| కేంద్ర అధికారాల కమిటీ చైర్మన్ : | నెహ్రూ |
| రూల్స్ కమిటీ చైర్మన్ : | రాజేంద్ర ప్రసాద్ |
| కేంద్ర రాజ్యాంగ కమిటీ చైర్మన్ : | నెహ్రూ |
| రాష్ట్రాల ర్యాజ్యాంగ కమిటీ చైర్మన్ : | వల్లభాయ్ పటేల్ |
| రాజ్యాంగ ముసాయిదా ప్రత్యేక కమిటీ చైర్మన్ : | అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ |
| 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగంలో : | 395 ప్రకరణలు, 22 భాగాలు, 8 షెడ్యూల్స్ ఉన్నాయి. |
| భారత రాజ్యాంగాన్ని ఐరావతంతో పోల్చింది: | కామత్ |

| రాజ్యాంగ పరిషత్తు - ముఖ్యమైన కమిటీలు | |
|---|---|
| **కమిటీ** | **నాయకత్వం** |
| 1) కేంద్ర అధికారాలు | జవహర్‌లాల్ నెహ్రూ |
| 2) ప్రాథమిక హక్కులు, మైనారిటీలు | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| 3) స్టీరింగ్ కమిటీ | రాజేంద్రప్రసాద్ |
| 4) రాష్ట్రాల రాజ్యాంగం | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| 5) ముసాయిదా రాజ్యాంగం పరిశీలన | శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ |
| 6) ప్రక్రియ నిబంధనలు (Rules of Procedure) | డా॥ రాజేంద్ర ప్రసాద్ |
| 7) ముసాయిదా కమిటీ | డా॥ బి.ఆర్.అంబేద్కర్ చైర్మన్ |
| | – గోపాలస్వామి అయ్యంగార్ |
| | – అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ |
| | – డా॥ కె. యం. మున్షీ |
| | – మహ్మద్ సయ్యద్ సాదుల్లా |
| | – ఎన్. మాధవరావు |
| | – టి.టి.కృష్ణమాచారి |

| భారతదేశ రాజ్యాంగ ఆధారాలు | | |
|---|---|---|
| *దేశ రాజ్యాంగం* | - | *తీసుకున్న ప్రధాన అంశం* |
| 1. బ్రిటన్ | – | పార్లమెంటరీ విధానం, సమన్యాయ పాలన, ఏక పౌరసత్వం |
| 2. అమెరికా | – | ప్రాథమిక హక్కులు, న్యాయ సమీక్షాధికారం, సుప్రీంకోర్టు |
| 3. కెనడా | – | బలమైన కేంద్ర ప్రభుత్వం, కేంద్రానికి అవశిష్టాధికారాలు |
| 4. ఐర్లాండ్ | – | ఆదేశిక సూత్రాలు, రాజ్యసభకు విశిష్ట వ్యక్తులను సభ్యులుగా నామినేట్ చేయడం |
| 5. వైమార్ (జర్మనీ) | – | అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాలు |
| 6. రష్యా | – | ప్రాథమిక విధులు |
| 7. దక్షిణాఫ్రికా | – | రాజ్యాంగ సవరణ విధానం |
| 8. ఫ్రాన్స్ | – | గణతంత్ర వ్యవస్థ |
| 9. ఆస్ట్రేలియా | – | ఉమ్మడి జాబితా |
| 10. జపాన్ | – | స్వేచ్ఛలకు రక్షణ (21వ ప్రకరణ) |

| *ప్రాతినిధ్యం వహించిన విభాగం* | | *రాజ్యాంగ పరిషత్తులోని ప్రముఖులు* |
|---|---|---|
| 1. భారత జాతీయ కాంగ్రెస్ | – | బాబూ రాజేంద్రప్రసాద్, నెహ్రూ, పటేల్ |
| 2. ముస్లింలు | – | మౌలానా అబుల్ కలాం ఆజాద్, మహమ్మద్ సయ్యద్ సాదుల్లా |
| 3. సిక్కులు | – | సర్దార్ బల్దేవ్‌సింగ్, హుకుంసింగ్ |
| 4. పారశీకులు | – | డా॥ హెచ్.పి. మోదీ |
| 5. మైనారిటీలు | – | డా॥ హెచ్.సి. ముఖర్జీ |
| 6. యూరోపియన్లు – (ఆంగ్లో ఇండియన్స్) | – | ఫ్రాంక్ అంటోని |
| 7. హిందూ మహాసభ | – | శ్యాంప్రసాద్ ముఖర్జీ, ఎం. ఆర్. జయకర్ |
| 8. అఖిల భారత షెడ్యూల్డ్ కులాల సంఘం | – | అంబేద్కర్ |
| 9. అఖిల భారత కార్మిక సంఘాలు | – | బాబూ జగ్జీవన్‌రాం |
| 10. అఖిల భారత జమీందార్ల సంఘం | – | దర్బంగా మహారాజా– కామేశ్వరిసింగ్ |
| 11. అఖిల భారత మహిళా సంఘం | – | డా॥ హంసామెహతా |
| 12. రాజకీయం నేపథ్యం లేని మేథావి వర్గం | – | సర్వేపల్లివారు, ప్రో.కె.టి.షా, హెచ్.వి. కామత్ |

| *రాజ్యాంగ పరిషత్‌కు ఎంపికైన తెలుగువారు* | |
|---|---|
| టంగుటూరి ప్రకాశం | భోగరాజు పట్టాభిసీతారామయ్య |
| కళా వెంకట్రావు | సి. దాసయ్య |
| నీలం సంజీవరెడ్డి | ఎం. కృష్ణారావు |
| కల్లూరి సుబ్బారావు | దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ |

## రాజ్యాంగ ప్రవేశిక

| | | |
|---|---|---|
| రాజ్యాంగ ప్రవేశికకు మూలాధారము | : | నెహ్రూ రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశ పెట్టిన ఆశయాల తీర్మానము |
| లౌకిక, సామ్యవాద, సమగ్రత అనే పదాలు ప్రవేశికలో చేర్చింది | : | 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా |
| గణతంత్ర విధానం అంటే | : | రాష్ట్రపతి ప్రజలచే పరోక్ష పద్ధతిలో ఎన్నిక కావడం |
| 1960 బేరుబారి భారత యూనియన్ కేసు ప్రకారం | : | ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదు |
| 1973 కేశవానంద భారతి తీర్పు ప్రకారం | : | ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం |
| 1994 ఎస్. ఆర్. బొమ్మై తీర్పు ప్రకారం | : | లౌకిక స్వభావం రాజ్యాంగ మౌళిక స్వరూపంలో అంతర్భాగం. |
| ప్రవేశికకు చేసిన మొదటి, చివరి రాజ్యాంగ సవరణ | : | 1976లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ |
| ప్రవేశిక భారతదేశ రాజకీయ జాతక చక్రం అన్నది | : | కె.యం. మున్షి |
| భారత రాజ్యాంగంలో గణతంత్ర విధానాన్ని తెలిపే ప్రకరణం | : | ప్రకరణ 54 |
| భారత రాజ్యాంగంలో లౌకికతత్వాన్ని తెలిపే ప్రకరణలు | : | 25 నుండి 28 వరకు గల ప్రకరణలు |
| భారత రాజ్యాంగంలో సామ్యవాద లక్షణాల్ని తెలిపేవి | : | పీఠిక (ప్రత్యక్షంగా) ఆదేశిక సూత్రాలు పరోక్షంగా |
| రాజ్యాంగంలో సార్వత్రిక వయోజన ఓటు హక్కు. (రాజకీయ న్యాయాన్ని) తెలిపే ప్రకరణ | : | ప్రకరణ 326 |

### రాజ్యాంగం ప్రవేశికలోని ప్రధాన పదాలకు వర్తించే ప్రకరణలు, అంశాలు

| పదం | | రాజ్యాంగ ప్రకరణలు, అంశాలు |
|---|---|---|
| సామ్యవాదం | – | ఆదేశ సూత్రాలు (నాల్గవ భాగం) |
| లౌకికత | – | ప్రకరణలు 25 నుంచి 28 వరకు మత స్వాతంత్ర్యాన్ని ప్రాథమిక హక్కుగా, లౌకిక భావనలు పెంపొందించడానికి హామీ ఇస్తాయి. |
| ప్రజాస్వామికత | – | సార్వత్రిక వయోజన ఓటు హక్కు (ప్రకరణ–326), నిర్ణీత కాలానికి ఎన్నికలు, చట్ట సభలకు ప్రభుత్వ బాధ్యత. |
| గణతంత్రం | – | దేశాధినేతగా ఎన్నికైన అధ్యక్షుడు (ప్రకరణ–54) |
| న్యాయం (సామాజిక, ఆర్థిక) | – | ఆదేశ సూత్రాలు, అంటరానితనం నిషేధం (ప్రకరణ–17), పీడన నిరోధ హక్కు (ప్రకరణలు–23, 24,38), 46 రిజర్వేషన్స్. |
| న్యాయం (రాజకీయ) | – | సార్వత్రిక వయోజన ఓటు హక్కు (ప్రకరణ – 326) |
| ఆలోచన, భావ ప్రకటన స్వేచ్ఛ | – | వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటన ప్రాథమిక హక్కు (ప్రకరణ–19) |
| విశ్వాసం, నమ్మకం, ఆరాధనా స్వేచ్ఛ | – | మత స్వాతంత్ర్య హక్కు ప్రాథమిక హక్కు (ప్రకరణ–25) |
| హోదా, అవకాశాలలో సమానత్వం | – | వివక్షతకు వ్యతిరేకంగా ప్రాథమిక హక్కు (ప్రకరణ–15), చట్టం ముందు సమానత్వం (ప్రకరణ–14), అంటరానితనం నిషేధం (ప్రకరణ–17), బిరుదుల రద్దు (ప్రకరణ–18). |
| | – | ఉద్యోగ కల్పనలో అందరికీ సమాన అవకాశాలు (ప్రకరణ–16). |
| | – | చట్టం ముందు అందరూ సమానం (ప్రకరణ–14) |
| | – | సార్వత్రిక వయోజన ఓటు హక్కు (ప్రకరణ–326). |
| | – | ఆదేశ సూత్రాలు (ప్రకరణ–39), సమానమైన పనికి సమాన వేతనం |
| వ్యక్తి గౌరవానికి హామీ ఇచ్చే సౌభ్రాతృత్వం | – | సామరస్యం పెంపొందించడం, భారత ప్రజలలో సోదరభావం కల్పించడం (ప్రకరణ–51(ఇ). |
| | – | వ్యక్తి గౌరవానికి హామీ ఇచ్చేందుకు భాగం–3లో ప్రాథమిక హక్కులకు హామీ. |
| | – | సరైన పని పరిస్థితులు కల్పించడం (ప్రకరణ–42). |
| | – | గౌరవమైన జీవనం, విశ్రాంతితో కూడిన ఉపాధి, సామాజిక, సాంస్కృతిక అవకాశాలు మొదలైనవి (ప్రకరణ–43). |

## భారత భూభాగం

| | | |
|---|---|---|
| భారత దేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా పేర్కొన్న ప్రకరణ | : | ప్రకరణ 1 |
| కొత్త రాష్ట్రాల ఏర్పాటు, సరిహద్దుల మార్పు, పేర్ల మార్పు చేసే అధికారం | : | పార్లమెంటుకి ఉంది |
| కొత్త రాష్ట్రాల ఏర్పాటులో రాష్ట్రాల అభిప్రాయాన్ని | : | కేంద్రం పరిగణనలోకి తీసుకోవచ్చు, తీసుకోకపోవచ్చు. |
| భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును థార్ కమిషన్ | : | తిరస్కరించింది |
| జె.వి.పి. కమిటి | : | రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణకి సంబంధించింది |
| ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకై విధివిధానాలను రూపొందించుటకు ఏర్పాటు చేసిన కమిటి | : | వాంచూ కమిటీ |
| భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ఫజల్ అలీ కమిషన్ | : | ఒకే భాష ఒకే రాష్ట్రం అనే అంశాన్ని వ్యతిరేకించినది |
| 1950లోభారతదేశంలో ఉన్న రాష్ట్రాల రకాలు | : | నాలుగు. పార్ట్– ఎ, పార్ట్–బి, పార్ట్–సి, పార్ట్–డి |
| రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ద్వారా 1956లోభారతదేశంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు | : | 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు |

**రాష్ట్రాల పేర్ల మార్పు :**

ప్రకరణ (3)ని అనుసరించి దిగువ పేర్కొన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పేర్లను మార్చడం జరిగింది.

| పాత పేరు | కొత్తపేరు | మార్పుచేసిన సంవత్సరం |
|---|---|---|
| **రాష్ట్రాలు :** | | |
| యునైటెడ్ ప్రావిన్సెస్ | ఉత్తరప్రదేశ్ | 1950 |
| మద్రాస్ | తమిళనాడు | 1969 |
| మైసూర్ | కర్నాటక | 1973 |
| **కేంద్రపాలిత ప్రాంతాలు :** | | |
| అమెని మినికాయ్ లాక్‌దీవులు అమిన్‌డిన్ ద్వీపాలు | లక్షద్వీప్ | 1973 |
| ఢిల్లీ | నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ | 1992 |

**రాష్ట్రాలుగా మారిన పూర్వ కేంద్రపాలిత ప్రాంతాలు**

| పేరు | రాష్ట్రంగా ఏర్పడిన సంవత్సరం |
|---|---|
| హిమాచల్ ప్రదేశ్ | 1971 |
| మణిపూర్ | 1972 |
| త్రిపుర | 1972 |
| మిజోరాం | 1987 |
| అరుణాచల్ ప్రదేశ్ | 1987 |
| గోవా | 1987 |

**కేంద్రపాలిత ప్రాంతాల రాజధానులు**

| కేంద్రపాలిత ప్రాంతం | రాజధాని నగరం |
|---|---|
| ఢిల్లీ | ఢిల్లీ |
| అండమాన్, నికోబార్ దీవులు | పోర్ట్‌బ్లెయిర్ |
| లక్షద్వీప్ | కవరత్తి |
| దాద్రా, నగర్ హవేలీ | సిల్వస్సా |
| డామన్, డయ్యూ | డామన్ |
| చండీగర్ | చండీగర్ |
| పుదుచ్చేరి | పుదుచ్చేరి |

(ఇదివరకు ఫ్రెంచ్ పాలనలో ఉన్న ప్రాంతాలు కరైకల్, మాహె, యానాం లను కలిపి పుదుచ్చేరిగా ఏర్పాటు చేశారు).

**1956 తర్వాత ఏర్పడిన కొత్త రాష్ట్రాలు :**

| | రాష్ట్రం పేరు | ఏర్పడిన సంవత్సరం |
|---|---|---|
| 1) | ఆంధ్రప్రదేశ్ | 1956 |
| 2) | కర్ణాటక | 1956 |
| 3) | కేరళ | 1956 |
| 4) | మధ్యప్రదేశ్ | 1956 |
| 5) | మహారాష్ట్ర | 1960 |
| 6) | గుజరాత్ | 1960 |
| 7) | నాగాలాండ్ | 1963 |
| 8) | హర్యానా | 1966 |
| 9) | హిమాచల్ ప్రదేశ్ | 1971 |
| 10) | మణిపూర్ | 1972 |

| | | | |
|---|---|---|---|
| 11) | త్రిపుర | 1972 | **1956కు ముందున్న రాష్ట్రాలు .** |
| 12) | మేఘాలయ | 1972 | 1) మద్రాస్ (తమిళనాడు) |
| 13) | సిక్కిం | 1975 | 2) అస్సాం |
| 14) | మిజోరాం | 1987 | 3) బీహార్ |
| 15) | అరుణాచల్ ప్రదేశ్ | 1987 | 4) ఒరిస్సా |
| 16) | గోవా | 1987 | 5) పశ్చిమ బెంగాల్ |
| 17) | ఛత్తీస్‌గఢ్ | 2000 | 6) పంజాబ్ |
| 18) | ఉత్తరాఖండ్ | 2000 | 7) రాజస్థాన్ |
| 19) | జార్ఖండ్ | 2000 | 8) జమ్ము, కాశ్మీర్ |
| 20) | తెలంగాణా | 2014 | 9) ఉత్తరప్రదేశ్ |

## పౌరసత్వం

| | |
|---|---|
| రాజ్యాంగంలో పౌరసత్వాన్ని గురించి తెలిపే ప్రకరణలు : | 5 నుండి 11 వరకు గల ప్రకరణలు |
| భారతీయ పౌరులతో సమానంగా విదేశీయులకు కల్పించబడిన హక్కులు : | ప్రకరణలు 14, 20, 21, 23, 25, 27 |
| భారత పార్లమెంటు మొట్టమొదటిసారిగా పౌరసత్వ చట్టాన్ని రూపొందించింది: | 1955లో |
| 1950 జనవరి 26 తర్వాత భారత్‌లో పుట్టిన ప్రతి వ్యక్తి పొందేపౌరసత్వం : | పుట్టుక ద్వారా పౌరసత్వం(జస్సోలి) |
| 1950 జనవరి 26 తర్వాత భారతీయ తండ్రికి పుట్టిన వారు పొందే పౌరసత్వం : | వారసత్వం ద్వారా పౌరసత్వం(జస్‌సాంగ్వినాస్) |
| 1956 పౌరసత్వం చట్టం ప్రకారం భారత పౌరసత్వాన్ని కోల్పోయే పద్ధతులు : | మూడు |
| భారతీయులు ఎవరైనా స్వచ్ఛందంగా పౌరసత్వాన్ని వదులుకుంటే అది : | స్వచ్ఛందంగా రద్దు (రీనౌన్‌సేషన్) |
| విదేశీ పౌరసత్వాన్ని పొందినవారు పౌరసత్వం చట్టం ప్రకారం పౌరసత్వాన్ని కోల్పోవడం : | రద్దు చేయడం (టర్మినేషన్) |
| దేశద్రోహానికి పాల్పడిన పౌరులు పౌరసత్వాన్ని కోల్పోవడం : | బలవంతపు రద్దు (డిప్రవేషన్) |
| భారతదేశంలో ఉన్న పౌరసత్వ విధానం : | ఏక పౌరసత్వ విధానము |

## ప్రాథమిక హక్కులు

| | |
|---|---|
| రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల్ని తెలిపే ప్రకరణలు : | 12 నుండి 35 వరకు గల ప్రకరణలు |
| ప్రాథమిక హక్కులకు ఆధారం : | అమెరికా రాజ్యాంగం |
| ప్రాథమిక హక్కులకు స్వభావం : | న్యాయ సంరక్షణ ఉంది |
| జాతీయ అత్యవసర పరిస్థితులలో రద్దుకాని ప్రాథమికహక్కులు : | 20, 21 ప్రకరణలు |
| ప్రాథమిక హక్కుల్ని సవరించే అధికారం గలవారు : | పార్లమెంటుకు ఉంది |
| సమానత్వపు హక్కు : | 14 నుండి 18 వరకు గల ప్రకరణలు |
| వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కు : | 19 నుండి 22 వరకు గల ప్రకరణలు |
| పీడనను నిరోధించే హక్కు : | 23,24 ప్రకరణలు |
| మత స్వాతంత్ర్యపు హక్కు : | 25 నుండి 28వరకు గల ప్రకరణలు |
| సాంస్కృతిక విద్యా విషయక హక్కు : | 29, 30 ప్రకరణలు |
| ఆస్తి హక్కు : | 31వ ప్రకరణ (తొలగించబడినది) |
| రాజ్యాంగ పరిహార హక్కు : | 32వ ప్రకరణ |
| ప్రాథమిక హక్కులతో సరిలేని లేక వాటి స్థాయిని తగ్గించే చట్టాలు చెల్లవు అని తెలిపేది : | 13వ ప్రకరణ |
| చట్టం ముందు అందరూ సమానులే అనే 14వ ప్రకరణకి బ్రిటన్‌లో అమల్లో వున్న ఆధారం : | సమన్యాయ పాలన |
| చట్టం మూలంగా సమాన రక్షణ అనే భావనకి ఆధారం : | అమెరికా రాజ్యాంగం |

| | |
|---|---|
| ప్రకరణ 14లో పేర్కొన్న 'అందరూ సమానులే' అనే సూత్రం మినహాయింపు: | రాష్ట్రపతి, గవర్నర్‌కి వర్తించదు |
| జాతి, మత, కుల, లింగ వివక్షతలను నిషేధించే ప్రకరణం : | 15వ ప్రకరణ |
| ప్రభుత్వోద్యోగాల్లో పౌరులందరికి సమానావకాశాలు కల్పించే ప్రకరణ : | 16వ ప్రకరణ |
| ఉద్యోగాలలో, ప్రమోషన్లలో ఎస్.సి., ఎస్.టి.లకి రిజర్వేషన్లగూర్చి తెలిపే ప్రకరణ : | 16(4)వ ప్రకరణ |
| బాలాజి V/s మైసూర్, ఇంద్రసహానీ V/s భారత ప్రభుత్వం కేసులు తీర్పులు: | రిజర్వేషన్లు 50%కి మించరాదు |
| అస్పృశ్యతను నిషేధించే ప్రకరణం : | 17వ ప్రకరణ |
| పౌరహక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించింది : | 1976లో |
| షెడ్యూల్డ్ కులాల, తెగల అకృత్యాల నిరోధక చట్టాన్ని చేసింది : | 1989లో |
| బిరుదుల నిషేధాన్ని తెలిపే ప్రకరణ : | 18వ ప్రకరణ |
| భారతరత్న పద్మవిభూషణ, పద్మభూషణ, పద్మశ్రీ వంటి పౌర పురస్కారాలను ప్రవేశపెట్టబడినవి: | 1954 |
| భారతరత్న పద్మవిభూషణ, పద్మభూషణ, పద్మశ్రీ వంటి పౌర పురస్కారాలను నిషేధించింది : | జనతా ప్రభుత్వం 1977లో |
| పౌర పురస్కారాలను పునరుద్ధరించబడింది : | 1980లో |
| 19వ ప్రకరణలో ఉన్న మొత్తం వ్యక్తిగత స్వేచ్ఛలు: | 6(1-A నుండి 1-G వరకు) |
| తొలగింపుకి గురైన వ్యక్తిగత స్వేచ్ఛ అనగా ఆస్థి సంపాదనా స్వాతంత్ర్యం | 19 (1-F) ప్రకరణ |
| పత్రికా, సమాచార, ప్రసార స్వేచ్ఛలకి ఆధారం : | 19 (1-ఎ) ప్రకరణ |
| సమాచార హక్కుచట్టం 2005కి ఆధారం : | 19 (1-ఎ) ప్రకరణ |
| ఒకే నేరానికి రెండు శిక్షలను నిషేధించే ప్రకరణ : | 20(2) ప్రకరణ |
| జీవించే స్వేచ్ఛను కల్పించే ప్రకరణ : | 21వ ప్రకరణ |
| 'చట్టం నిర్దేశించిన పద్ధతి' అనే భావనకి ఆధారం: | జపాన్ రాజ్యాంగం |
| 'డ్యూ ప్రొసెస్ ఆఫ్ లా'అనే భావానికి ఆధారం : | అమెరికా రాజ్యాంగం |
| ప్రాథమిక విద్యాహక్కును – 2002 రాజ్యాంగంలో చేర్చబడినది : | 21–ఎ ప్రకరణ |
| అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రక్షణ కల్పించే ప్రకరణ : | 22వ ప్రకరణ |
| దేశ రక్షణ, శాంతి భద్రతల దృష్ట్యా చేసే చట్టాలు : | ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలు |
| బాల కార్మిక వ్యవస్థ రద్దుని తెలిపే ప్రకరణ : | 24వ ప్రకరణ |
| బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టాన్ని చేసింది : | 1986లో |
| జాతీయ, రాష్ట్రస్థాయి బాలల కమిషన్లకి ఆధారం : | బాల కార్మిక హక్కుల, కమిషన్ల చట్టం – 2007 |
| మత వ్యవహారాల నిర్వహణకు చెందిన స్వేచ్ఛనిచ్చే ప్రకరణ : | 26వ ప్రకరణ |
| ప్రభుత్వ విద్యాసంస్థల్లో మత బోధనని నిషేధించే ప్రకరణ : | 28వ ప్రకరణ |
| మైనారిటీ విద్యాసంస్థల ఏర్పాటుకి అనుమతినిచ్చే ప్రకరణ : | 30వ ప్రకరణ |
| ఆస్థి హక్కుని తొలగించింది : | 1978లో జనతా ప్రభుత్వం 44వ రాజ్యాంగ సవరణ ద్వారా |
| రాజ్యాంగ ఆత్మ, హృదయంగా అభివర్ణితమైన ప్రకరణ : | 32వ ప్రకరణ |
| ప్రాథమిక హక్కుల అమలుకి రిట్లు జారీ గురించి తెలిపే ప్రకరణ : | 32 (2)వ ప్రకరణ |
| హైకోర్టు జారీ చేసే రిట్లకి ఆధారం : | 226వ ప్రరణ |
| ప్రొహిబిషన్ : | దిగువ కోర్టు తన పరిదిని అతిక్రమించినప్పుడు పైకోర్టు జారీ చేస్తుంది |
| సెర్షియోరారి :దిగువ కోర్టు తన పరిధికి మించి విచారణ చేపడితే ఆ కేసును పై కోర్టుకి లేదా యితర కోర్టులకు బదిలీ చేయడం | |
| కోవారెంటో : | అక్రమంగా అధికారాలను నిర్వహించడాన్ని నిరోధిస్తుంది. |
| ప్రాథమిక హక్కుల అమలుకు సంబంధించి మార్పు చేసే అధికారం పార్లమెంట్‌కు కల్పించే ప్రకరణ : | 33వ ప్రకరణ |
| మార్షల్ లా గురించి తెలిపే ప్రకరణ: | 34వ ప్రకరణ |

# ఆదేశిక సూత్రాలు

ఆదేశిక సూత్రాలు గురించి తెలిపే నిబంధనలు : 36 నుండి 51 వరకు గల ప్రకరణలు

ఆదేశిక సూత్రాలు పొందుపరచబడిన రాజ్యాంగ భాగము : నాలుగవ భాగము

ఆదేశిక సూత్రాలు ఏ దేశ రాజ్యాంగం నుండి గ్రహింపబడ్డాయి: ఐర్లాండ్ రాజ్యాంగం నుండి

ఆదేశిక సూత్రాలకు న్యాయ సంరక్షణ ఉందా?: లేదు

ఆదేశిక సూత్రాల ముఖ్య ఉద్దేశ్యం : శ్రేయోరాజ్య స్థాపన

ఆదేశిక సూత్రాలు ఎన్ని రకాలుగా వర్గీకరింపబడ్డాయి?: 3 రకాలుగా 1. సామ్యవాద 2. గాంధేయ 3. ఉదారవాద నియమాలుగా

ఆదేశిక సూత్రాలను 3 రకాలుగా వర్గీకరించింది : ఎం.పి. శర్మ, ఎం.పి. జైన్, జి. ఎన్. జోషి

సామ్యవాద నియమాల్ని తెలిపే ఆదేశిక సూత్రాలు : ప్రకరణలు 38, 39, 41, 42, 43

గాంధేయ నియమాల్ని తెలిపే ఆదేశిక సూత్రాలు : ప్రకరణలు 40, 43, 46, 47, 48, 48 (ఎ), 49

ఉదారవాద నియమాల్ని తెలిపే ఆదేశిక సూత్రాలు : ప్రకరణలు 43(ఎ), 44, 45, 50, 51

38వ ప్రకరణ ఉద్దేశ్యం : ప్రభుత్వం ఆర్థిక, సాంఘిక, రాజకీయ న్యాయాన్ని సాధించడం

39వ ప్రకరణ ఉద్దేశ్యాలు : సంపద కేంద్రీకరణను నివారించడం, సమాన పనికి సమాన వేతనం, ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవడం

39(1)వ ప్రకరణ తెలిపే అంశం : పిల్లలు హుందాగా పెరగడానికి అవకాశం కల్పించడం

39 (ఎ) వ ప్రకరణ తెలిపే అంశం : పేదలకు ఉచిత న్యాయాన్ని అందించడం

40వ ప్రకరణ ఉద్దేశ్యం : పంచాయితీరాజ్ సంస్థల ఏర్పాటు

41వ ప్రకరణ ఉద్దేశ్యాలు : నిరుద్యోగులకు, వికలాంగులకు, వృద్ధులకు జీవన భృతి కల్పిచడం, విద్యాహక్కు, పని హక్కు కల్పించడం

42వ ప్రకరణ ఉద్దేశ్యాలు : హేతుబద్ధమైన పనిగంటలు, స్త్రీలకు ప్రసూతి సౌకర్యాలు, పని చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించడం

42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగానికి చేర్చిన ప్రకరణలు : 39(ఎ), 43 (ఎ), 48(ఎ)

43వ ప్రకరణ ఉద్దేశ్యాలు : కుటీర పరిశ్రమల స్థాపన, కార్మికుల శారీరక, మానసిక వికాసానికి కృషి

43 (ఎ) వ ప్రకరణ తెలిపే అంశం : పారిశ్రామిక యాజమాన్యంలో కార్మికులకి భాగస్వామ్యం కల్పించడం

44వ ప్రకరణ ఉద్దేశ్యం : ఉమ్మడి సివిల్ కోడ్‌ను రూపొందించడం

45వ ప్రకరణ ఉద్దేశ్యం : చిన్న పిల్లల సంరక్షణ, 6 సం॥ లోపు బాలబాలికలకు ఉచిత విద్య కల్పించడం

46వ ప్రకరణ ఉద్దేశ్యం : బలహీన వర్గాల ప్రజల విద్యా, సామాజికాభివృద్ధికి ప్రత్యేక రిజర్వేషన్స్

47వ ప్రకరణ ఉద్దేశ్యం : మద్యపాన నిషేధం, పోషకాహారం ప్రజారోగ్యం, జీవన ప్రమాణాల పెంపు.

48వ ప్రకరణ ఉద్దేశ్యం: గోవధ నిషేధం, వ్యవసాయ పశుసంవర్ధనకి పాటుపడటం.

48 (ఎ) ప్రకరణ ఉద్దేశ్యం : అటవీ, జంతు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ

49వ ప్రకరణ ఉద్దేశ్యం : చారిత్రక, జాతీయ ప్రాధాన్యం ఉన్న కట్టడాలు, ప్రదేశాలు, వస్తువులు సంరక్షణ

50వ ప్రకరణ ఉద్దేశ్యం : కార్యనిర్వాహక శాఖ నుండి న్యాయశాఖను వేరు చేయడం

51వ ప్రకరణ ఉద్దేశ్యం : అంతర్జాతీయ శాంతికి, భద్రతలకు కృషి

ఆదేశిక సూత్రాలను పోస్ట్‌డేటెడ్ చెక్‌గా వర్ణించింది : కె.టి.షా

ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు సమప్రాధాన్యం ఉంది : 1980 మినర్వామిల్స్ తీర్పు

రాజ్యాంగంలో ఇతర భాగాల్లో ఉన్న ఆదేశిక సూత్రాలు : ప్రకరణలు 335, 350 (ఎ), 351

## ప్రాథమిక విధులు

ప్రాథమిక విధుల్ని రాజ్యాంగంలో పొందు పర్చింది : 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా

ప్రాథమిక విధులను సిఫార్సు చేసిన కమిటీ : స్వరణ్ సింగ్ కమిటి

ప్రాథమిక విధులను తెలిపే రాజ్యాంగ ప్రకరణ : 4- ఎ భాగంలోని 51 - ఎ

మొత్తం ప్రాథమిక విధులు : 11 (51 ఎ నుండి కె వరకు)

11వ ప్రాథమిక విధి కొరకు చేసిన రాజ్యాంగ సవరణ : 2002లో 86వ రాజ్యాంగ సవరణ

ప్రాథమిక విధులకు న్యాయ సంరక్షణ : లేదు

దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను, సమగ్రతను కాపాడాలని తెలిపే ప్రాథమిక విధి : 51(సి)

ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాలని తెలిపే ప్రాథమిక విధి : 51 (హెచ్)

6-14 సంIIలోపు పిల్లలకి తల్లిదండ్రులు విద్యావకాశాలు కల్పించాలని చెప్పే ప్రాథమిక విధి : 51 (కె)

రాజ్యాంగాన్ని, జాతీయ గీతం, పతాకాన్ని గౌరవించాలని తెలిపే ప్రాథమిక విధి : 51 (ఎ)

పర్యావరణాన్ని, వన్యప్రాణి సంరక్షణను గూర్చి తెలిపే ప్రాథమిక విధి : 51 (జి)

1999లో ప్రాథమిక విధులపై నియమించిన కమిటీ: వర్మకమిటీ

వన్యప్రాణి సంరక్షణ చట్టం చేసింది : 1972లో

అడవుల పరిరక్షణ చట్టం చేసింది : 1980లో

పౌరహక్కుల పరిరక్షణ చట్టం చేసింది : 1955లో

ప్రజా ప్రాతినిధ్య చట్టం చేసింది : 1951 మరియు 1950లో

## పదవీ ప్రమాణ స్వీకార పద్ధతులు

రాష్ట్రపతి పదవీ ప్రమాణ స్వీకారాన్ని తెలిపే ప్రకరణ : ప్రకరణం 60

రాష్ట్రపతిచే పదవీ ప్రమాణ స్వీకారాన్ని చేయించేది: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేసే పద్ధతి : రాజ్యాంగాన్ని, చట్టాన్ని సంరక్షిస్తానని

ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారాన్ని తెలిపే ప్రకరణ : ప్రకరణ 69

ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారాన్ని చేసే పద్ధతి : రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తానని

గవర్నర్ ప్రమాణస్వీకారాన్ని తెలిపే ప్రకరణ : ప్రకరణ 159

గవర్నర్ ప్రమాణస్వీకారం చేసే పద్ధతి : రాజ్యాంగాన్ని, చట్టాన్ని పరిరక్షిస్తానని

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి /న్యాయమూర్తి ప్రమాణస్వీకార పద్ధతి : రాజ్యాంగంపట్ల విశ్వాసాన్ని కల్గిఉండి, రాజ్యాంగానికి బద్ధుడనై, రాజ్యాంగాన్ని సంరక్షిస్తాను

కాగ్ ప్రమాణ స్వీకార పద్ధతి : రాజ్యాంగం పట్ల విశ్వాసాన్ని కల్గిఉండి, రాజ్యాంగానికి బద్ధుడనై, రాజ్యాంగాన్ని సంరక్షిస్తాను

కేంద్ర మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని తెలిపే ప్రకరణ : ప్రకరణ 75(4)

కేంద్ర మంత్రుల ప్రమాణ స్వీకార పద్ధతి : అధికారాలను సక్రమంగా నిర్వర్తించి, రహస్యాలను కాపాడతానని ప్రమాణం చేస్తారు

పార్లమెంటు సభ్యుల ప్రమాణ స్వీకార పద్ధతి : రాజ్యాంగంపట్ల విశ్వాసాన్ని కల్గి ఉండి, దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షిస్తానని ప్రమాణం చేస్తారు.

# కేంద్ర ప్రభుత్వం

## రాష్ట్రపతి

రాజ్యాంగంలో కేంద్ర కార్యనిర్వాహక శాఖకి సంబంధించిన ప్రకరణలు : 52 నుండి 78 వరకు గల ప్రకరణలు

రాష్ట్రపతి కావడానికి గల కనీస వయస్సు : 35 సం॥ నిండి ఉండాలి

రాష్ట్రపతిగా పోటీ చేయడానికి గల కనీస విద్యార్హత : విద్యార్హతలను రాజ్యాంగంలో పేర్కొన లేదు.

ఎం.పి., ఎమ్మెల్యేలుగా ఉన్నవారు రాష్ట్రపతి పదవికి పోటీచేస్తే : పదవులకు రాజీనామా చెయ్యవలసిన అవసరం లేదు

ప్రభుత్వోద్యోగులు రాష్ట్రపతి పదవికి పోటీచేస్తే : ఉద్యోగానికి రాజీనామా చెయ్యాలి

రాష్ట్రపతిగా పోటీచేసే వ్యక్తి చెల్లించాల్సిన డిపాజిట్ : రూ. 15,000

రాష్ట్రపతి అభ్యర్థికి ఉండవలసిన నియోజక గణసభ్యుల మద్దతు : 50 మంది ప్రతిపాదించడం, 50 మంది బలపర్చడం

రాష్ట్రపతికి కేంద్ర కార్యనిర్వహక వ్యవస్థ అధికారాలు తెలియజేసే ప్రకరణ : 53వ ప్రకరణ

రాష్ట్రపతి ఎన్నిక గురించి తెలిపే ప్రకరణ : 54వ ప్రకరణ

రాష్ట్రపతి ఎన్నిక జరిగే పద్ధతి : పరోక్షంగా, నైష్పత్తిక ప్రాతినిధ్య ఏక ఓటు బదలాయింపు పద్ధతి

ఎం.పి. ఓటు విలువ : మొత్తం రాష్ట్రాల శాసనసభ్యుల ఓటు విలువ/ ఎన్నికైన పార్లమెంటు సభ్యుల సంఖ్య

ఎం.ఎల్.ఎ ఓటు విలువ : రాష్ట్రం మొత్తం జనాభా/ ఎన్నికైన శాసనసభ్యుల సంఖ్య x 1/1000

రాష్ట్రపతి ఎన్నికలో అత్యధిక ఓటు విలువ కలిగిన రాష్ట్రం : ఉత్తరప్రదేశ్

రాష్ట్రపతి ఎన్నికలో అతి తక్కువ ఓటు విలువ ఉన్న రాష్ట్రం : సిక్కిం

ప్రిన్సిపుల్ ఆఫ్ పారిటీ అంటే : మొత్తం ఎంఎల్ఏల ఓటు విలువ మొత్తం ఎంపిల ఓటు విలువకు సమానం కావడం

రాష్ట్రపతి ఎన్నిక నియోజక గణంలో ఖాళీలు ఉంటే : ఎన్నిక వాయిదా వెయ్యవలసిన అవసరం లేదు

రాష్ట్రపతి ఎన్నిక వివాదాల్ని పరిష్కరించేంది : సుప్రీంకోర్టు మాత్రమే

రాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ప్రకటిస్తే : రాష్ట్రపతి గతంలో జారీచేసిన ఆదేశాలు చెల్లుబాటు అవుతాయి.

రాష్ట్రపతిగా ఎన్ని పర్యాయాలు ఎన్నిక కావచ్చు? : ఎన్ని పర్యాయాలైనా ఎన్నిక కావచ్చు.

రాష్ట్రపతి పదవీ కాలం : 5 సం॥లు

రాష్ట్రపతి తొలగింపు విధానాన్ని తెలిపే ప్రకరణ : 61వ ప్రకరణ

రాష్ట్రపతిని తొలగించే పద్ధతి : మహాభియోగ తీర్మానం ద్వారా

రాష్ట్రపతిని తొలగించడానికి చూపించే కారణం : రాజ్యాంగ అతిక్రమణ

మహాభియోగ తీర్మాన ఆమోదానికి కావలసిన సభ్యుల మద్దతు సంఖ్య : మొత్తం సభ్యులలో 2/3 వంతు

రాష్ట్రపతి ప్రస్తుత వేతనం : రూ. 1,50,000

రాష్ట్రపతి వేసవి విడిది : సిమ్లా

రాష్ట్రపతి శీతల విడిది : హైదరాబాద్‌లోని బొల్లారం

ప్రకరణ 74 (1) తెలిపే అంశం : కేంద్ర మంత్రిమండలి సహాయంతో రాష్ట్రపతి విధులు నిర్వర్తిస్తాడు

ప్రకరణ 79 తెలిపే అంశం : రాష్ట్రపతి పార్లమెంటులో అంతర్భాగం

రాష్ట్రపతిచే నియమింపబడేవారు: ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు. రాష్ట్రగవర్నర్లు, కాగ్, ఎన్నికల కమిషనర్లు, అటార్నీ జనరల్, యు.పి.ఎస్.సి. ఛైర్మన్ మరియు సభ్యులు మొదలగువారు.

రాష్ట్రపతి ఆర్డినెన్సులను జారీ చేయడం గురించి తెలిపే ప్రకరణ : ప్రకరణ 123

ఆర్డినెన్స్ పార్లమెంటుచే ఆమోదింపబడకుండా అమలులో ఉండే గరిష్ట కాలం : 7 1/2 నెలలు

**అబ్సల్యూట్ వీటో అంటే :** ఏదైనా బిల్లును రాష్ట్రపతి తిరస్కరిస్తే ఎట్టి పరిస్థితుల్లోను అది చట్టంగా మారదు

**క్వాలిఫైడ్ వీటోఅంటే:** భారత రాష్ట్రపతికి ఈ అధికారం లేదు.

భారత రాష్ట్రపతికి లేని వీటో అధికారం : క్వాలిఫైడ్ వీటో అధికారం

**సస్పెన్సివ్ వీటో అంటే :** రాష్ట్రపతి బిల్లుపై తన అభిప్రాయాలను తెలియజేస్తూ దానిని పునఃపరిశీలించాల్సిందిగా పార్లమెంట్ ఉభయ సభలకు బిల్లు పంపడం

**పాకెట్ వీటో అంటే:** రాష్ట్రపతి బిల్లును ఆమోదించకుండా, తిరస్కరించకుండా నిరవధికంగా నిలిపివేయడం

రాష్ట్రపతి న్యాయాధికారాలు : పార్డన్ – క్షమాభిక్ష

రెమిషన్ – శిక్షాకాలాన్ని తగ్గించడం

కమ్యుటేషన్ – శిక్షను మార్పు చేయడం (కాలం మరియు రకం)

రెప్రయివ్ – శిక్ష అమలును వాయిదా వేయడం

రెస్పయిట్ – శిక్షా రకాన్ని మార్చడం

ప్రకరణ 53(2) తెలిపే అంశం : రాష్ట్రపతి భారత ప్రభుత్వ సర్వసైన్యాధిపతి

రాష్ట్రపతి ఎన్ని విధాల అత్యవసర పరిస్థితులను విధించవచ్చు : 3 (ప్రకరణ–352, 356, 360)

మొట్టమొదటి ముస్లిం రాష్ట్రపతి : జాకీర్ హుస్సేన్

అతి తక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి : జాకీర్ హుస్సేన్

తాత్కాలిక రాష్ట్రపతిగా ఉన్న మొదటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి : హిదయతుల్లా

స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన మొదటి రాష్ట్రపతి : వి.వి.గిరి

ఎన్నిక వివాదంపై సుప్రీం కోర్టుకి హాజరైన రాష్ట్రపతి : వి.వి.గిరి

పదవిలో ఉండగా మరణించిన రెండో రాష్ట్రపతి : ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

రెండు పర్యాయాలు ఎన్నికైన రాష్ట్రపతి : రాజేంద్రప్రసాద్

ఎక్కువ పర్యాయాలు సుప్రీంకోర్టు సలహా తీసుకున్న రాష్ట్రపతి : రాజేంద్రప్రసాద్

## ఉప రాష్ట్రపతి

ఉపరాష్ట్రపతిని గురించి తెలిపే ప్రకరణలు: 63 నుండి 69 వరకు గల ప్రకరణలు

### భారత రాష్ట్రపతులు

| పేరు | పదవీకాలం | పేరు | పదవీకాలం |
|---|---|---|---|
| డాక్టర్ రాజేంద్రప్రసాద్ | 1950 జనవరి – 1962 మే | బి.డి. జట్టి (తాత్కాలిక రాష్ట్రపతి) | 1977 ఫిబ్రవరి – 1977 జులై |
| డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ | 1962 మే – 1967 మే | నీలం సంజీవ రెడ్డి | 1977 జులై – 1982 జులై |
| డా॥ జాకీర్ హుస్సేన్ (పదవిలో ఉండగా మరణించారు.) | 1967 మే – 1969 మే | జ్ఞానీ జైల్‌సింగ్ | 1982 జులై – 1987 జులై |
| వి.వి. గిరి (తాత్కాలిక రాష్ట్రపతి) | 1969 మే – 1969 జులై | ఎం. హిదయతుల్లా | 1982 అక్టోబర్‌లో రాష్ట్రపతి పదవీబాధ్యతలు నిర్వహించారు. |
| జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా (తాత్కాలిక రాష్ట్రపతి) | 1969 జులై– 1969 ఆగస్టు | ఆర్. వెంకటరామన్ | 1987 జులై – 1992 జులై |
| వి.వి. గిరి | 1969 ఆగస్టు – 1974 ఆగస్టు | డా॥ శంకర్ దయాళ్ శర్మ | 1992 జులై – 1997 జులై |
| ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ (పదవిలో ఉండగా మరణించారు.) | 1974 ఆగస్టు –1977 ఫిబ్రవరి | డా॥ కె.ఆర్. నారాయణన్ | 1997 జులై – 2002 జులై |
| | | డా॥ ఎ.పి.జె. అబ్దుల్‌కలాం | 2002 జులై – 2007 జులై |
| | | శ్రీమతి ప్రతిభా పాటిల్ | 2007 జులై నుంచి 2012 జులై |
| | | ప్రణబ్ ముఖర్జీ | 2012 జులై నుంచి |

ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఉండవలసిన నియోజక గణ సభ్యుల మద్దతు : 20 మంది ప్రతిపాదించాలి, 20 మంది దాన్ని బలపరచాలి

ఉపరాష్ట్రపతి ఎన్నిక జరిగే పద్ధతి : నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి

ప్రకరణ 64 : ఉపరాష్ట్రపతి తన పదవి రీత్యా రాజ్యసభ అధ్యక్షుడు

ప్రకరణ 65 : ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా పదవి బాధ్యతలు నిర్వహించడం

ప్రకరణ 66 : ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం

ప్రకరణ 67 : ఉపరాష్ట్రపతి తొలగింపు

ప్రకరణ 68 : ఉపరాష్ట్రపతి కార్యాలయంలో ఖాళీ స్థానాలన్ని భర్తీ చేయడానికి ఎన్నికల నిర్వహణకు సమయం

ప్రకరణ 69 : ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం

ఉపరాష్ట్రపతిని తొలగించే విధానం : మహాభియోగ తీర్మానం ద్వారా కాకుండా సాధారణ పద్ధతిలోనే తొలగిస్తారు.

ఉపరాష్ట్రపతి నెలసరి వేతనం : రూ. 1,25,000

రాజ్యసభలో ఉపరాష్ట్రపతి హోదా : ఎక్స్ అఫిషియో ఛైర్మన్

మొట్టమొదటి ఉపరాష్ట్రపతి : సర్వేపల్లి రాధాకృష్ణన్

తాత్కాలిక రాష్ట్రపతిగా ఉన్న మొదటి ఉపరాష్ట్రపతి : వి.వి.గిరి

**భారత ఉప రాష్ట్రపతులు**

| పేరు | పదవీకాలం | పేరు | పదవీకాలం |
|---|---|---|---|
| డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ (రెండు పర్యాయాలు) | 1952–1962 | ఆర్. వెంకట్రామన్ | 1984–1987 |
| డాక్టర్ జాకిర్ హుస్సేన్ | 1962–1967 | డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ | 1987–1992 |
| వి.వి. గిరి | 1967–1969 | కె.ఆర్. నారాయణన్ | 1992–1997 |
| గోపాల్ స్వరూప్ పాఠక్ | 1969–1974 | కృష్ణకాంత్ | 1997–2002 |
| బి.డి. జెట్టి | 1974–1979 | భైరాన్‌సింగ్ షెకావత్ | 2002–2007 |
| మహమ్మద్ హిదయతుల్లా | 1979–1984 | మహమ్మద్ హమీద్ అన్సారీ | 2007–2012 |
| | | మహమ్మద్ హమీద్ అన్సారీ | 2012 నుంచి |

## ప్రధానమంత్రి - కేంద్ర మంత్రిమండలి

కేంద్ర మంత్రిమండలిని గూర్చి తెలిపే ప్రకరణలు : 74, 75, 77, 78

ప్రభుత్వానికి వాస్తవ కార్యనిర్వాహకుడు : ప్రధాన మంత్రి

ప్రకరణ 75(1) తెలిపే అంశం : ప్రధాన మంత్రి నియామకం

ప్రకరణ 75(2) తెలిపే అంశం : రాష్ట్రపతికి విశ్వాసం ఉన్నంత కాలం మంత్రులు పదవుల్లో కొనసాగుతారు.

ప్రకరణ 75(3) తెలిపే అంశం : మంత్రులు సమిష్టిగా లోక్‌సభకి భాధ్యత వహిస్తారు.

ప్రకరణ 75(4) తెలిపే అంశం : మూడో షెడ్యూల్డ్ లో ఉన్న విధంగా రాష్ట్రపతి మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

ప్రకరణ 75 (5) తెలిపే అంశం: మత్రులుగా పనిచేసే వారు ఎంపిలై ఉండాలి లేదా 6 నెలల్లోగా ఎన్నికైనా కావాలి లేదా నియామకమైనా పొందాలి

ప్రకరణ 78 తెలిపే అంశం : ప్రధాని సమాచారాన్ని రాష్ట్రపతికి అందించడం

ప్రధాని ఛైర్మన్‌గా ఉండే మండలులు : నీతి ఆయోగ్ (ప్రణాళిక సంఘం), గవర్నింగ్ కౌన్సిల్ (జాతీయ అభివృద్ధి మండలి), అంతర్ రాష్ట్ర మండలి, జాతీయ జలవనరుల మండలి

ప్రధాని సమానుల్లో ప్రథముడు అని పేర్కొన్నది : లార్డ్ మార్లే

ప్రధాని సూర్యుడైతే సూర్యునిచుట్టూ తిరిగే గ్రహాలే మంత్రులు : ఐవర్ జన్నింగ్స్

91వ రాజ్యాంగ సవరణ తెలిపే అంశం : లోక్‌సభ మొత్తం సభ్యులలో 15%కి మించకుండా మంత్రి మండలి సంఖ్య ఉండాలి. (ప్రధానమంత్రిని కలుపుకొని)

క్యాబినెట్ అనే పదాన్ని ఏ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చారు : 44వ రాజ్యాంగ సవరణ 1978

ప్రకరణ 352 తెలిపే అంశం : క్యాబినెట్ మంత్రుల గురించి

కిచెన్ క్యాబినెట్ అంటే : ప్రధానమంత్రి సన్నిహితులు, బంధువులు

స్టేట్ మంత్రులు అంటే : ఇండిపెండెంట్ చార్జి కలిగిన మంత్రులు మరియు స్వతంత్ర ప్రతిపత్తిలేని సహాయమంత్రులు.

సూపర్ క్యాబినెట్‌గా పేర్కొనే కమిటీ : రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటి

డిప్యూటీ ప్రధానమంత్రికి రాజ్యాంగ హోదా : లేదు

## ప్రధానమంత్రి

★ అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రి : జవహర్‌లాల్ నెహ్రూ

★ భారత విదేశాంగ విధాన రూపశిల్పి : జవహర్‌లాల్ నెహ్రూ

★ మొట్టమొదటి తాత్కాలిక ప్రధాని : గుల్జారిలాల్ నందా

★ జై జవాన్, జై కిసాన్ అనే నినాదాన్నిచ్చిన ప్రధాని : లాల్‌బహదూర్ శాస్త్రి

★ 1965 పాకిస్తాన్‌తో యుద్ధసమయంలో ఉన్న ప్రధాని : లాల్‌బహదూర్ శాస్త్రి

★ తాష్కెంట్ ఒప్పందంపై సంతకం చేసిన ప్రధాని : లాల్‌బహదూర్ శాస్త్రి

★ భారతదేశపు తొలి మహిళా ప్రధాని : ఇందిరాగాంధీ

★ మధ్యంతర ఎన్నికలు మొదటిసారిగా నిర్వహించిన ప్రధాని : ఇందిరాగాంధీ

★ 1969లో మొట్టమొదటిసారిగా బ్యాంకుల్ని జాతీయం చేసింది : ఇందిరాగాంధీ

★ 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రధాని : ఇందిరాగాంధీ

★ అత్యధిక రాజ్యాంగ సవరణలు ఏ ప్రధాని కాలంలో జరిగాయి : ఇందిరాగాంధీ

★ ఏ ప్రధాని కాలంలో 1974లో మొదటిసారిగా అణుపరీక్షలు జరిగాయి : ఇందిరాగాంధీ

★ పదవిలో ఉండి పార్లమెంటు సభ్యులుగా ఓడిపోయిన ప్రధాని : ఇందిరాగాంధీ

★ రాజ్యసభ సభ్యులుగా ఉండి మొదటిసారిగా ప్రధాని పదవి చేపట్టింది : ఇందిరాగాంధీ

★ తొలి కాంగ్రేసేతర ప్రధాని : మొరార్జీ దేశాయ్

★ భారత పార్లమెంటులో అత్యధికసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టింది : మొరార్జీ దేశాయ్

★ ఏకకాలంలో ఇద్దరు ఉపప్రధానులను కలిగివున్న ప్రధానమంత్రి : మొరార్జీ దేశాయ్

★ పార్లమెంటును ఎదుర్కోకుండానే రాజీనామా చేసిన ప్రధాని : చరణ్ సింగ్

★ అతి చిన్నవయసులో ప్రధాని పదవి చేపట్టిన వ్యక్తి : రాజీవ్ గాంధీ

★ ఓటుహక్కు వయసును 18 సం॥కి తగ్గించిన ప్రధాని : రాజీవ్ గాంధీ

★ పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని తెచ్చిన ప్రధాని : రాజీవ్ గాంధీ

★ అవిశ్వాస తీర్మానం ద్వారా పదవికోల్పోయిన మొదటి ప్రధాని : వాజ్‌పాయ్

★ యంగ్‌టర్క్‌గా పిలువబడిన ప్రధాని : చంద్రశేఖర్

★ దక్షిణ భారతదేశానికి చెందిన తొలి ప్రధాని : పి.వి. నరసింహారావు

★ ఆర్థిక సంస్కరణలను ప్రారంభించిన ప్రధాని : పి.వి. నరసింహారావు

★ విశ్వాస తీర్మానం ద్వారా పదవి కోల్పోయిన మొదటి ప్రధాని : వి.పి.సింగ్

## భారత ప్రధానమంత్రులు

| పేరు | కాలం | పేరు | కాలం |
|---|---|---|---|
| 1. జవహర్‌లాల్ నెహ్రూ (పదవిలో ఉండగా మరణించారు) | 1947 - 1964 | 9. రాజీవ్ గాంధీ | 1984 - 1989 |
| 2. గుల్జారీలాల్ నందా (తాత్కాలిక) | 1964 - 1964 | 10. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ | 1989 - 1990 |
| 3. లాల్‌బహదూర్ శాస్త్రి (పదవిలో ఉండగా మరణించారు) | 1964 - 1966 | 11. చంద్రశేఖర్ | 1990 - 1991 |
| | | 12. పి.వి. నరసింహారావు | 1991 - 1996 |
| | | 13. అటల్ బిహారీ వాజ్‌పేయి | 1996 - 1996 |
| 4. గుల్జారీలీల్ నందా (తాత్కాలిక) | 1966 - 1966 | 14. హెచ్.డి. దేవగౌడ | 1996 - 1997 |
| 5. శ్రీమతి ఇందిరా గాంధీ | 1966 - 1977 | 15. ఐ.కె. గుజ్రాల్ | 1997 - 1998 |
| 6. మొరార్జీ దేశాయ్ | 1977 - 1979 | 16. అటల్ బిహారి వాజ్‌పేయి | 1998 - 2004 |
| 7. చరణ్ సింగ్ | 1979 - 1980 | 17. మన్మోహన్ సింగ్ | 2004 - 2014 |
| 8. శ్రీమతి ఇందిరా గాంధీ | 1980 - 1984 | 18. నరేంద్ర దామోదర్ దాస్ మోడీ | 2014 నుంచి |

## ఉపప్రధానులు

★ డిప్యూటీ ప్రధానమంత్రి పదవి : రాజ్యాంగేతర పదవి

★ మొట్టమొదటి ఉప ప్రధాని : సర్దార్ వల్లభాయ్ పటేల్

★ ఇప్పటివరకు ఉపప్రధానులుగా చేసినవారి సంఖ్య : 7

| | ఉప ప్రధాని | ప్రధానమంత్రి |
|---|---|---|
| 1. | సర్దార్ వల్లభాయ్ పటేల్ | జవహర్‌లాల్ నెహ్రూ |
| 2. | మురార్జీ దేశాయ్ | ఇందిరాగాంధీ |
| 3. | చరణ్ సింగ్ మరియు | మొరార్జీ దేశాయ్ |
| 4. | జగజ్జీవన్‌రామ్ | మొరార్జీ దేశాయ్ |
| 5. | వై.బి. చవాన్ | చరణ్‌సింగ్ |
| 6. | దేవీలాల్ | వి.పి. సింగ్ |
| 7. | దేవీలాల్ | చంద్రశేఖర్ |
| 8. | ఎల్.కె. అద్వాని | ఎ.బి. వాజ్‌పేయ్ |

## పార్లమెంట్

★ పార్లమెంట్ గురించి తెలియచేసే ప్రకరణలు : 79 నుండి 122 వరకు గల ప్రకరణలు

★ ప్రకరణ 79 ప్రకారం పార్లమెంట్ అంటే? : రాష్ట్రపతి, లోక్‌సభ, రాజ్యసభ.

★ లోక్‌సభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య : 552 = (550+2)

★ లోక్‌సభకు రాష్ట్రాల నుండి ఎన్నికయ్యే సభ్యుల సంఖ్య : 530

★ లోక్‌సభకు కేంద్రపాలిత ప్రాంతాలనుండి ఎన్నికయ్యే సభ్యుల సంఖ్య : 20

★ లోక్‌సభకు నామినేట్ చేయబడే ఆంగ్లో ఇండియన్ల సంఖ్య : 2

★ ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్య : 545

★ ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్యను ఎప్పటివరకు మార్చరాదు : 2026

★ భారతదేశంలో అమల్లోవున్న ఓటింగ్‌పద్ధతి : రహస్య ఓటింగ్ పద్ధతి

★ ఓటింగ్ వయోపరిమితిని 18 సం॥లకు తగ్గించిన రాజ్యాంగ సవరణ : 61వ రాజ్యాంగ సవరణ

★ ఏ ప్రకరణ ప్రకారం ఎస్.సి., ఎస్.టి.లకు లోక్‌సభలో స్థానాలు రిజర్వ్ చేయబడ్డాయి : ప్రకరణ 330 ప్రకారం.

★ లోక్‌సభలో అత్యధిక స్థానాలున్న రాష్ట్రం : ఉత్తర ప్రదేశ్

★ లోక్‌సభ సభ్యునిగా పోటీచేయడానికి ఉండవలసిన కనీస వయసు : 25 సం॥లు

★ లోక్‌సభకి పోటీచేసే అభ్యర్థి చెల్లించాల్సిన ధరావత్తు : రూ॥ 25,000

★ లోక్‌సభ సాధారణ కాలపరిమితి : 5 సం॥లు

★ ఏ రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభ పదవీకాలం 6 సం॥లకి పొడిగింపబడింది : 42వ రాజ్యాంగ సవరణ ద్వారా.

★ ఏ రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభ పదవీకాలం తిరిగి 5 సం॥లకి తగ్గించబడింది : 44వ రాజ్యాంగ సవరణ ద్వారా.

★ రాజ్యసభను గురించి తెలిపే ప్రకరణం : 80వ ప్రకరణ

★ రాజ్యసభకు రాష్ట్రపతిచే నామినేట్ చేయబడే సభ్యుల సంఖ్య : 12

★ ప్రస్తుతం ఉన్న రాజ్యసభ సభ్యుల సంఖ్య : 245

★ రాజ్యసభలో అత్యధిక స్థానాలున్న రాష్ట్రం? : ఉత్తర ప్రదేశ్

★ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి కనీస వయస్సు?: 30 సం॥

★ రాజ్యసభ ఒక : శాశ్వత సభ

★ పార్లమెంట్ సభ్యుల నెలసరి వేతనం?: రూ. 50,000

★ సంవత్సరానికి పార్లమెంట్ ఎన్ని పర్యాయాలు సమావేశమవుతుంది?: మూడు సార్లు

★ పార్లమెంట్ సభ్యుల అనర్హతలు తెలిపే ప్రకరణ : 102వ ప్రకరణ

★ ఎన్నిరోజులు గైరుహాజరైతే పార్లమెంట్ సభ్యులు తమ సభ్యత్వం కోల్పోతారు?: 60 రోజులు వరుసగా

**లోక్‌సభ కాలపరిమితి**

| వరుస సంఖ్య | పనిచేసిన కాలం | | వరుస సంఖ్య | పనిచేసిన కాలం | |
|---|---|---|---|---|---|
| మొదటి సభ | 1952–57 | పూర్తికాలం | తొమ్మిదవది | 1989–91 | ఐదేళ్ళకాలం పూర్తికాలేదు |
| రెండోది | 1957–62 | పూర్తికాలం | పదోది | 1991–96 | పూర్తికాలం |
| మూడోది | 1962–67 | పూర్తికాలం | పదకొండవది | 1996–97 | ఐదేళ్ళకాలం పూర్తికాలేదు |
| నాలుగవది | 1967–1970 | ఐదేళ్ళ కాలం పూర్తికాలేదు | పన్నెండవది | 1998–99 | ఐదేళ్ళకాలం పూర్తికాలేదు |
| ఐదోది | 1971–1977 | ఎమర్జెన్సీ అధికారాల కింద గడువు మరో సంవత్సరం పొడిగింపు | పదమూడవది | 1999–2004 | గడువుకు 6 నెలల ముందే ఎన్నికలు జరిగాయి. |
| ఆరవది | 1977–79 | ఐదేళ్ళకాలం పూర్తికాలేదు | పద్నాలుగవది | 2004–2009 | పూర్తికాలం |
| ఏడవది | 1980–84 | పూర్తికాలం | పదిహేనవది | 2009–2014 | పూర్తికాలం |
| ఎనిమిదవది | 1985–89 | పూర్తికాలం | పదహారవది | 2014 | కొనసాగుతోంది. |

**లోక్‌సభ,రాజ్యసభలకు రాష్ట్రాలకు కేటాయించిన స్థానాలు:**

| రాష్ట్రం పేరు | స్థానాల కేటాయింపు | |
|---|---|---|
| | లోక్‌సభ | రాజ్యసభ |
| **రాష్ట్రాలు:** | | |
| ఆంధ్రప్రదేశ్ | 25 | 11 |
| అరుణాచల్ ప్రదేశ్ | 2 | 1 |
| అస్సాం | 14 | 7 |
| బీహార్ | 40 | 16 |
| ఛత్తీస్‌ఘడ్ | 11 | 5 |
| గోవా | 2 | 1 |
| గుజరాత్ | 26 | 11 |
| హర్యానా | 10 | 5 |
| హిమాచల్ ప్రదేశ్ | 4 | 3 |
| జమ్ము, కాశ్మీర్ | 6 | 4 |
| జార్ఖండ్ | 14 | 6 |
| కర్ణాటక | 28 | 12 |
| కేరళ | 20 | 9 |
| మధ్యప్రదేశ్ | 29 | 11 |
| మహారాష్ట్ర | 48 | 19 |
| మణిపూర్ | 2 | 1 |
| మేఘాలయ | 2 | 1 |
| మిజోరాం | 1 | 1 |
| నాగలాండ్ | 1 | 1 |
| ఒరిస్సా | 21 | 10 |
| పంజాబ్ | 13 | 7 |
| రాజస్థాన్ | 25 | 10 |
| సిక్కిం | 1 | 1 |
| తమిళనాడు | 39 | 18 |
| తెలంగాణా | 17 | 7 |
| త్రిపుర | 2 | 1 |
| ఉత్తరాంచల్ | 5 | 3 |
| ఉత్తర ప్రదేశ్ | 80 | 31 |
| వెస్ట్ బెంగాల్ | 42 | 16 |
| **కేంద్రపాలిత ప్రాంతాలు** | | |
| అండమాన్, నికోబార్ | 1 | – |
| చండీఘర్ | 1 | – |
| దాద్రా, నాగర్ హవేలి | 1 | – |
| డామన్, డయ్యూ | 1 | – |
| ఢిల్లీ | 7 | 3 |
| లక్షద్వీప్ | 1 | – |
| పాండిచ్చేరి | 1 | 1 |

## స్పీకర్

★ భారతదేశంలో సభాపతి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పదవిని ఎప్పుడు ఏర్పాటు చేశారు?: 1919లో

★ భారతదేశపు మొట్టమొదటి స్పీకర్?: జి.వి. మౌలంకర్ (1946-56)

★ స్పీకర్‌ను ఏ కారణాలతో పదవి నుండి తొలగించ వచ్చు?: అధికార దుర్వినియోగం, రాజ్యాంగ ఉల్లంఘన

★ ప్రస్తుతం స్పీకర్ నెలసరి వేతనం?: రూ. 1,25,000

★ ఒక బిల్లు ద్రవ్యబిల్లా, కాదా అని నిర్ణయించేది?: స్పీకర్

★ సభావ్యవహారాల కమిటీకి అధ్యక్షత వహించేది?: స్పీకర్

★ ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ నెలసరి వేతనము?: రూ. 90,000

★ స్వాతంత్ర్యానంతరం మొదటి డిప్యూటీ స్పీకర్?: అనంతశయనం అయ్యంగార్

★ రాజ్యసభ ఛైర్మన్ రాజ్యసభలో: సభ్యుడు కాదు

★ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులకు ఏక కాలంలో ఖాళీ ఏర్పడితే:? ప్యానల్ స్పీకర్లు సభకు అధ్యక్షత వహిస్తారు.

★ రాజ్యసభ మొట్టమొదటి డిప్యూటీ ఛైర్మన్?: క్రిష్ణమూర్తిరావు

★ సాధారణ బిల్లులను గురించి తెలిపే ప్రకరణ?: ప్రకరణ 107

★ ఆర్థిక బిల్లులు గురించి తెలిపే ప్రకరణ?: ప్రకరణ 117

★ ద్రవ్య బిల్లులు గురించి తెలిపే ప్రకరణ : ప్రకరణ 110

★ సాధారణ బిల్లులను...: ఉభయసభలలో ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు

★ ద్రవ్య బిల్లులను...: రాష్ట్రపతి పూర్వానుమతితో లోక్‌సభలో ప్రవేశపెట్టాలి

★ ఆర్థిక బిల్లులను...: రాష్ట్రపతి పూర్వానుమతితో లోక్‌సభలోనే ప్రవేశపెట్టాలి

★ ఒక బిల్లు ద్రవ్యబిల్లా, ఆర్థిక బిల్లా అని నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?: స్పీకర్‌కు

★ ప్రైవేటు మెంబర్ బిల్లు అంటే?: మంత్రిచే కాకుండా ఇతర ఏ సభ్యుడితోనైనా ప్రతిపాదించబడే బిల్లు

★ ప్రభుత్వ బిల్లు అంటే?: మంత్రిచే ప్రతిపాదించబడే బిల్లు

★ సాధారణ బిల్లును రాజ్యసభ గరిష్టంగా వాయిదా వేసే కాలం?: 6 నెలలు

★ ద్రవ్యబిల్లును రాజ్యసభ గరిష్టంగా వాయిదా వేసే కాలం?: 14 రోజులు

★ ఉభయ సభల సంయుక్త సమావేశానికి వీలులేనిది: ద్రవ్యబిల్లు విషయంలో

★ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించేది?: స్పీకర్

★ ద్రవ్యబిల్లులను రాష్ట్రపతి....: తిరస్కరించడం, పునఃపరిశీలనకు పంపడం చేయరాదు

★ ఇప్పటివరకు ఎన్ని ఉభయసభల సంయుక్త సమావేశాలు జరిగాయి?: మూడు

★ సంయుక్త సమావేశాలు జరిగిన అంశాలు?: వరకట్నం నిషేధ బిల్లు, (1961) బ్యాంకింగ్ సర్వీస్ రెగ్యులేషన్ బిల్లు (1978), ప్రివెన్షన్ ఆఫ్ టెర్రరిజం బిల్లు (2002)

★ పార్లమెంటు సభ్యుల ప్రత్యేక హక్కులను తెలిపే ప్రకరణ?: ప్రకరణ 105

## లోక్‌సభ స్పీకర్లు

| లోక్‌సభ సంఖ్య | పేరు | కాలం | లోక్‌సభ సంఖ్య | పేరు | కాలం |
|---|---|---|---|---|---|
| 1. | గణేష్ వాసుదేవ్ మౌలాంకర్ (తొలి స్పీకర్) | 1947–1956 | 9. | రబీరే | 1989–1991 |
| 2. | ఎం. అనంతశయనం అయ్యంగార్ | 1956–1962 | 10. | శివరాజ్ పాటిల్ | 1991–1996 |
| 3. | హుకుమ్ సింగ్ | 1962–1967 | 11. | పి.ఎ. సంగ్మా | 1996–1998 |
| 4. | డా॥ నీలం సంజీవ రెడ్డి (తొలి ఆంధ్రుడు) | 1967–1969 | 12. | జి.ఎం.సి. బాలయోగి (తొలి దళిత స్పీకర్) | 1998–2002 |
| 5. | డా॥ గురుదయాళ్ సింగ్ థిల్లాన్ | 1969–1975 | 13. | మురళిమనోహర్ జోషి | 2002–2004 |
| 6. | బలిరామ్ భగత్ | 1976–1977 | 14. | సోమనాథ్ చటర్జీ | 2004–2009 |
| 7. | కె. ఎస్. హెగ్డే | 1977–1980 | 15. | శ్రీమతి మీరాకుమార్ (తొలి మహిళా స్పీకర్) | 2009–2014 |
| 8. | డా॥ బలరాం జక్కర్ (రెండు లోక్‌సభలకు స్పీకర్‌గా పనిచేశారు) | 1980–1989 | 16. | సుమిత్రా మహాజన్ | 2014 నుండి |

## పార్లమెంటరీ కమిటీలు

★ పార్లమెంటరీ కమిటీలు ఎన్నిరకాలు?: రెండు రకాలు 1. స్థాయీ కమిటీలు 2. తాత్కాలిక కమిటీలు

★ నిరంతరాయంగా పనిచేసే కమిటీలు?: స్థాయీ కమిటీలు

★ నివేదిక సమర్పణతో రద్దు కాబడే కమిటీలు?: తాత్కాలిక కమిటీలు

★ స్థాయీ కమిటీలు ఎన్ని రకాలు?: రెండురకాలు 1. సాధారణ కమిటీలు 2. ఆర్థిక కమిటీలు

★ పార్లమెంటరీ కమిటీలలో అతి ప్రాచీన కమిటీ?: ప్రభుత్వ ఖాతాల కమిటీ

★ ప్రభుత్వ ఖాతాల కమిటీలో ఉండే సభ్యుల సంఖ్య?: 22 (15+7)

- ★ ప్రభుత్వ ఖాతాల కమిటీకి స్నేహితుడు, మార్గదర్శి ఎవరు?: కాగ్ నివేదిక
- ★ అంచనాల కమిటీలో సభ్యుల సంఖ్య?: 30 మంది (కేవలం లోక్‌సభ సభ్యులు & గరిష్ట సభ్యులు ఉండే కమిటీ)
- ★ ప్రభుత్వరంగ సంస్థల కమిటీ సభ్యుల సంఖ్య?: 22 మంది(15+7)
- ★ లోక్‌సభకే ఉద్దేశించిన ప్రత్యేక కమిటీ?: ప్రైవేటు మెంబరు బిల్లుల కమిటీ
- ★ ప్రైవేట్ మెంబరు బిల్లుల కమిటీకి అధ్యక్షత వహించేది?: డిప్యూటీ స్పీకర్
- ★ లోక్‌సభకే ఉద్దేశించిన మరొక ప్రత్యేక కమిటీ?: సభ్యుల గైర్హాజరు కమిటీ
- ★ మొత్తం డిపార్ట్‌మెంట్ స్టాండింగ్ కమిటీలు ఎన్ని?: 24

## బడ్జెట్ ఆమోద ప్రక్రియ

- ★ భారతదేశంలో ఉన్న బడ్జెట్ రకాలు?: 2 రకాలు 1. సాధారణ బడ్జెట్ 2. రైల్వే బడ్జెట్
- ★ 1921లో ఏ కమిటీ సూచన మేరకు సాధారణ బడ్జెట్ నుండి రైల్వే బడ్జెట్‌ను వేరు చేశారు?: ఆక్‌వర్త్ కమిటీ
- ★ రైల్వే బడ్జెట్, సాధారణ బడ్జెట్‌లలో దేనిని ముందుగా పార్లమెంటులో ప్రవేశ పెడతారు?: రైల్వే బడ్జెట్‌ను
- ★ కోత తీర్మానం అంటే?: బడ్జెట్‌లోని పద్దుల నుండి నిర్ణీత మొత్తాన్ని తగ్గించుటకు చేసే ప్రతిపాదన
- ★ కోత తీర్మానాలు ఎన్ని రకాలు?: 3 రకాలు
- ★ పద్దుల నుండి నిర్ణీత మొత్తాన్ని తగ్గించడానికి ఉద్దేశించే తీర్మానం?: ఆర్థిక కోత తీర్మానం
- ★ పద్దుల నుండి 100 రూపాయలు తగ్గించమని చేసే తీర్మానం?: నామమాత్రపు కోత తీర్మానం
- ★ పద్దుల నుండి కోరిన మొత్తాన్ని ఒక రూపాయికి తగ్గించమని కోరే తీర్మానం?: విధాన కోత తీర్మానం
- ★ గిలెటిన్ అంటే?: చర్చ జరపకుండా అనేక పద్దులను ఒకేసారి ఆమోదించడం
- ★ ఆర్థిక బిల్లును పార్లమెంట్ ఎన్ని రోజులలోపల ఆమోదించాలి?: 75 రోజుల లోపల
- ★ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఎన్ని నెలలకు ఉద్దేశించబడుతుంది?: రెండె నెలలకు
- ★ బడ్జెట్ మొత్తం వ్యయంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ వ్యయం ఎంత? 1/6వ వంతు
- ★ ఓట్ ఆన్ క్రెడిట్ అంటే?: ఊహించని పరిణామాలకు అవసరమయ్యే ఖర్చు
- ★ అసాధారణ గ్రాంటు అంటే?: ప్రత్యేక ప్రయోజనం కొరకు చేయబడే ఖర్చు
- ★ నామమాత్రపు గ్రాంటు అంటే?: నామమాత్రంగా ఒక్క రూపాయి మొత్తానికి చేయబడు డిమాండ్
- ★ భారత రాజ్యాంగంలో ఎన్నిరకాల నిధులు ప్రస్తావించబడ్డాయి?: మూడు రకాల నిధులు
- ★ భారత సంఘటిత నిధిని గురించి తెలిపే ప్రకరణ?: ప్రకరణ 266(1)
- ★ సంఘటిత నిధి అంటే? : కేంద్ర ప్రభుత్వం ఆర్.బి.ఐ.లో తెరిచిన ఖాతా
- ★ భారత అగంతుక నిధిని గురించి తెలిపే ప్రకరణ?: ప్రకరణ 267(1)
- ★ భారత అగంతుక నిధి ఎవరి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది?: రాష్ట్రపతి ఆధ్వర్యంలో
- ★ ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఉపయోగించే నిధి?: అగంతుక నిధి
- ★ పార్లమెంటు సమావేశాలు జరగడానికి అవసరమైన కోరం ఎంత?: 1/10వంతు
- ★ లోక్‌సభలో కోరం ఎంత?: 55 మంది సభ్యులు
- ★ రాజ్యసభలో కోరం ఎంత?: 25 మంది సభ్యులు

## పార్లమెంటరీ పదజాలం

- ★ లోక్‌సభను రద్దు చేయడాన్ని ఏమంటారు?: డిజల్యూషన్
- ★ తాత్కాలికంగా సభా కార్యక్రమాల్ని నిలిపివేయడాన్ని ఏమంటారు?: వాయిదా (అడ్జోర్న్)
- ★ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేయడాన్ని ఏమంటారు?: నిరవధిక వాయిదా (సైనిడై)
- ★ సభా సమావేశాలు ముగియడాన్ని ఏమంటారు?: దీర్ఘకాలిక వాయిదా
- ★ సభలో మౌఖికంగా సమాధానాలు ఇచ్చే ప్రశ్నలను ఏమంటారు?: నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలు
- ★ అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయాలపై అడిగే ప్రశ్నలు?: స్వల్ప వ్యవధి ప్రశ్నలు
- ★ పార్లమెంటులో జీరో అవర్‌ని ఎప్పటినుండి ప్రవేశ పెట్టారు?: 1962 నుండి
- ★ జీరో అవర్ ఎప్పుడు ప్రారంభమవుతుంది?: ప్రశ్నోత్తరాల సమయం తర్వాత
- ★ సావధాన తీర్మాణం అంటే?: అత్యంత ముఖ్యమైన విషయంపై ప్రభుత్వం నుండి సమాధానాన్ని రాబట్టడానికి ఉపయోగించేది
- ★ సభలో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటే?! 50 మంది సభ్యుల మద్దతు అవసరం
- ★ వాయిదా తీర్మానం ప్రత్యేకత?: దీన్ని లోక్‌సభలోనే ప్రవేశపెట్టాలి
- ★ సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే?: 50 మంది సభ్యుల మద్దతు అవసరం
- ★ అత్యధికంగా అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొన్న ప్రధాని?: ఇందిరాగాంధి (13), పి.వి. నరసింహారావు (8)
- ★ అవిశ్వాస తీర్మానాన్ని మొదటిగా ఎదుర్కొన్న ప్రధాని?: నెహ్రూ
- ★ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే?: దీనిని అనుమతిస్తే సభా కార్యక్రమాల్ని ప్రక్కనపెట్టి ఈ అంశాన్ని చర్చించాలి
- ★ ఎగ్జిట్‌పోల్ అంటే?: ఎన్నికల్లో ఓటింగ్ జరిగే సమయంలో ఓటు వేసిన వారి అభిప్రాయాన్ని తెలుసుకునే ఫలితాలను అంచనాగట్టే పద్ధతి
- ★ హంగ్ పార్లమెంట్ అంటే?: ఏ రాజకీయ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాని పరిస్థితి
- ★ కేంద్రంలో ఏర్పడిన మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం?: మొరార్జీ దేశాయ్ నాయకత్వంలో ఏర్పడింది
- ★ కేంద్రంలో ఇప్పటి వరకు మొత్తం ఎన్ని సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి?: మొత్తం 10

## భారత న్యాయ వ్యవస్థ

- ★ సుప్రీంకోర్టు నిర్మాణం అధికార విధులను తెలిపే ప్రకరణలు?: 124 నుండి 147 వరకు గల ప్రకరణలు
- ★ భారత న్యాయవ్యవస్థ...?: ఏకీకృత న్యాయ వ్యవస్థ
- ★ భారతదేశంలో మొట్టమొదటిసారిగా సుప్రీంకోర్టును ఏర్పాటు చేసింది?: రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం 1774లో
- ★ స్వతంత్ర భారతదేశంలో సుప్రీంకోర్టు అమలులోకి వచ్చిన తేదీ?: 1950 జనవరి 28
- ★ ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య?: 1+30=31 మంది
- ★ ప్రారంభంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య?: 1+7=8మంది
- ★ సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించేది?: రాష్ట్రపతి
- ★ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడే వ్యక్తికి ఎన్ని సంవత్సరాలు హైకోర్టు న్యాయమూర్తిగా అనుభవం ఉండాలి?: 5 సం॥లు
- ★ సుప్రీంకోర్టు జడ్జీల పదవీ విరమణ కాలం ఎంత?: 65సం॥లు
- ★ సుప్రీంకోర్టు జడ్జీలను ఎలా తొలగిస్తారు?: అభిశంసనా తీర్మానం ద్వారా
- ★ సుప్రీం కోర్టు జడ్జీలను తొలగించే విధానాన్ని తెలిపే రాజ్యాంగ ప్రకరణ? – ప్రకరణ 124(4)

- ★ సుప్రీం కోర్టు జడ్జీలను ఏ కారణం చేత తొలగిస్తారు? – అసమర్థత, దుష్ప్రవర్తన
- ★ సుప్రీం కోర్టు జడ్జీలను తొలగించే తీర్మానానికి ఎంత మంది సభ్యుల మద్దతు అవసరం? – లోక్‌సభలో అయితే 100 మంది, రాజ్యసభలో అయితే 50 మంది
- ★ సుప్రీం కోర్టు జడ్జీల జీతభత్యాలను ఏ నిధినుండి చెల్లిస్తారు? – కేంద్ర సంఘటిత నిధినుండి
- ★ సుప్రీం కోర్టు జడ్జీల జీత భత్యాలను ఎటువంటి పరిస్థితులలో తగ్గించ వచ్చు? – ఆర్థిక అత్యవసర పరిస్థితి కాలంలో
- ★ సుప్రీం కోర్టు జడ్జీలను తొలగించే అభిశంశనా తీర్మానం ఆమోదం పొందాలంటే? – ఉభయ సభలు వేరువేరుగా ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలి
- ★ ప్రత్యేక మెజారిటీ అంటే? – మొత్తం సంఖ్యలో హాజరై ఓటు వేసిన వారిలో 2/3 వ వంతు మంది మద్దతు తెల్పటం
- ★ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నియామకాన్ని గూర్చి తెలిపే ప్రకరణ? – ప్రకరణ 126
- ★ సమాఖ్యకి సంబంధించిన వివాదాలను పరిష్కరించే న్యాయస్థానం? – సుప్రీంకోర్టు
- ★ దేశంలో అత్యున్నత అప్పీళ్ళ కోర్టు ఏది? – సుప్రీం కోర్టు
- ★ సుప్రీం కోర్టు రాష్ట్రపతికి సలహాను ఇవ్వవచ్చని తెలిపే ప్రకరణ – ప్రకరణ 143
- ★ సుప్రీం కోర్టు సలహాను రాష్ట్రపతి.... – పరిగణనలోకి తీసుకోవచ్చు లేక తీసుకోక పోవచ్చు
- ★ ఏ ప్రకరణం ప్రతి రాష్ట్రంలో ఒక హైకోర్టు ఉండాలి అని చెప్తుంది? – ప్రకరణ 214
- ★ రాష్ట్రస్థాయిలో అత్యున్నత న్యాయస్థానం ఏది? – హైకోర్టు
- ★ రెండు లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు చట్టంద్వారా ఒకే హైకోర్టు ఏర్పాటు చెయ్యవచ్చని తెలిపే ప్రకరణ? – 231వ ప్రకరణ
- ★ ప్రస్తుతం దేశంలో ఉన్న హైకోర్టుల సంఖ్య? – 24
- ★ సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ఉండవలసిన కనీస వయస్సు? – రాజ్యాంగంలో పేర్కొనలేదు
- ★ హైకోర్టు న్యాయమూర్తులచే పదవీ ప్రమాణ స్వీకారం చేయించేది? – ఆ రాష్ట్ర గవర్నర్
- ★ ఏ ప్రకరణం ప్రకారం హైకోర్టు జడ్జీలు తొలగించబడతారు? – ప్రకరణ 218
- ★ ఏ ప్రకరణం ప్రకారం హైకోర్టులు రిట్లు జారీ చేస్తాయి? – ప్రకరణ 226 ప్రకారం
- ★ రిట్ల జారీ విషయంలో హైకోర్టు, సుప్రీంకోర్టులలో దేని పరిధి ఎక్కువ? – హైకోర్టుల పరిధి ఎక్కువ
- ★ సబార్డినేట్ కోర్టులు ఏవి? – హైకోర్టు తరువాత వచ్చే దిగువ కోర్టులు
- ★ హైకోర్టు అధికార పరిధిని పెంచడానికి లేదా తగ్గించడానికి ఎవరికి అధికారం కలదు? – పార్లమెంటుకు
- ★ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రారంభంలో న్యాయమూర్తుల సంఖ్య? – 11+1 = 12
- ★ అదనపు న్యాయమూర్తుల గరిష్ట పదవీ కాలం ఎంత? – 2 సం॥లు
- ★ భారతదేశంలో తొలి మహిళా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి? – లీలాసేత్
- ★ భారతదేశంలో తొలి మహిళా హైకోర్టు న్యాయమూర్తి ఎవరు? – అన్నా చాంది
- ★ జాతీయ న్యాయ అకాడమీ ఎక్కడ ఉంది? – భోపాల్‌లో
- ★ సుప్రీంకోర్టుచే కొట్టివేయబడిన 99వ రాజ్యాంగ సవరణ ఉద్దేశ్యం – నేషనల్ జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు
- ★ ఇంతవరకు రాష్ట్రపతి ఎన్నిసార్లు సుప్రీంకోర్టు సలహాను కోరాడు? – 15 సార్లు
- ★ సుప్రీంకోర్టు ఏ ప్రకరణం ప్రకారం రిట్లు జారీ చేస్తుంది? – 32వ ప్రకరణం ప్రకారం
- ★ రిట్లు జారీ చేసే అధికారం సుప్రీంకోర్టు ఏ అధికార పరిధిలోకి వస్తుంది? – ప్రాథమిక అధికార పరిధిలోకి
- ★ న్యాయ సమీక్షాధికారం అంటే? – చట్టసభలు చేసే చట్టాలు రాజ్యాంగ విరుద్ధమైతే సుప్రీంకోర్టు వాటిని కొట్టివేయడం
- ★ రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే విషయంలో అంతిమ నిర్ణయాధికారం ఎవరిది? – సుప్రీంకోర్టుది
- ★ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల వివాదాన్ని పరిష్కరించేంది? – సుప్రీంకోర్టు

★ సుప్రీంకోర్టు న్యాయ సమీక్షాధికారం అనే భావన ఏ దేశ రాజ్యాంగం నుండి గ్రహింపబడింది? – అమెరికా దేశం

★ అమెరికా రాజ్యాంగం నుండి పునఃసమీక్షాధికారం అంటే? – సుప్రీంకోర్టు తన తీర్పును తానే మార్చుకోవడం

★ న్యాయశాఖ క్రియాశీలత అనేది....? – రాజ్యాంగాన్ని అమలు పర్చడంలో న్యాయశాఖ క్రియశీలత

★ ఏ ప్రకరణం ప్రకారం పార్లమెంట్ సుప్రీంకోర్టు అధికార పరిధిని విస్తృతం చేస్తుంది? – ప్రకరణ 138 ప్రకారం

★ మొట్టమొదటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి? – హెచ్.జె. కానియా

★ సుప్రీంకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి? – ఫాతిమా బీబీ

★ దళిత వర్గాలనుండి మొట్టమొదటి సారిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసింది? – కె.జి. బాలకృష్ణన్

★ సుప్రీంకోర్టులో సుదీర్ఘకాలం ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసింది? – వై.వి. చంద్రచూడ్

★ సుప్రీంకోర్టులో అతి తక్కువ కాలం పనిచేసిన ప్రధాన న్యాయమూర్తి? – కె. నాగేందర్ సింగ్

★ గోలక్‌నాథ్ కేసు సమయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి? – కోకా సుబ్బారావు

★ కేశవానంద భారతి కేసు సమయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి? – ఎస్. ఎం. సిక్రీ

**న్యాయమూర్తుల జీత భత్యాలు**

| | |
|---|---|
| సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి | రూ. 1,00,000 |
| సుప్రీంకోర్టు న్యాయమూర్తి | రూ. 90,000 |
| హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి | రూ. 90,000 |
| హైకోర్టు న్యాయమూర్తి | రూ. 80,000 |

# రాష్ట్ర ప్రభుత్వం

## రాష్ట్ర గవర్నర్

★ రాష్ట్ర ప్రభుత్వాలను గూర్చి రాజ్యాంగంలోని ఎన్నవ భాగం పేర్కొంటుంది? – 6వ భాగం

★ 6వ భాగం వర్తించని రాష్ట్రం ఏది? – జమ్మూ కాశ్మీర్

★ తనకంటూ ప్రత్యేక రాజ్యాంగం గల రాష్ట్రం – జమ్మూ కాశ్మీర్

★ రెండు లేక అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలకు ఒకే గవర్నర్ ఉండవచ్చని చెప్పే రాజ్యాంగ సవరణ ఏది? – 7వ రాజ్యాంగ సవరణ

★ ఏ ప్రకరణం ప్రకారం రాష్ట్రపతి గవర్నర్‌ని నియమిస్తాడు? 155వ ప్రకరణం ప్రకారం

★ గవర్నర్ కావడానికి గల కనీస వయస్సు? – 35 సం॥లు

★ రాష్ట్ర ప్రథమ పౌరుడు ఎవరు? – ఆ రాష్ట్ర గవర్నర్

★ గవర్నర్ వ్యవస్థ ఎక్కడి నుండి గ్రహించబడినది? 1935 భారత ప్రభుత్వ చట్టం నుండి

★ గవర్నర్ నియామకాన్ని ఏ రాజ్యాంగం నుండి గ్రహించారు? – కెనడా రాజ్యాంగం నుండి

★ గవర్నర్ పదవీ కాలం ఎంత? – 5 సం॥లు

★ ఒక వ్యక్తి తన స్వంత రాష్ట్రానికి గవర్నర్‌గా ఉండవచ్చా? – ఉండరాదు అనేది సాంప్రదాయం

★ గవర్నర్ నెలసరి వేతనం ఎంత? – రూ. 1,10,000

★ గవర్నర్ జీత భత్యాలను ఏ నిధి నుండి చెల్లిస్తారు? – రాష్ట్ర సంఘటిత నిధినుండి

★ ఒక్కవ్యక్తి రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా ఉంటే? – జీత భత్యాలను రెండు రాష్ట్రాలు సమాన నిష్పత్తిలో చెల్లిస్తాయి

★ గవర్నర్ అధికారిక నివాసాన్ని ఏమంటారు? –రాజ్ భవన్

★ గవర్నర్‌చే పదవీ ప్రమాణ స్వీకారం చేయించేది? – ఆ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

★ గవర్నర్ నిజమైన కార్యనిర్వాహకుడిగా ఎప్పుడు మారతాడు? – ప్రకరణ 356 ప్రకారం ఆ రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించినప్పుడు

★ రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర శాసనసభలో...? – సభ్యుడు కాదు

★ ఉరిశిక్షను రద్దు చేసే అధికారం రాష్ట్ర గవర్నర్‌కు ఉందా? – లేదు

★ సైనిక కోర్టులు ఇచ్చిన తీర్పులలో గవర్నర్ జోక్యం చేసుకోవచ్చా? – చేసుకోకూడదు

★ ఆర్డినెన్స్ యొక్క గరిష్ట అమలు కాలం ఎంత? –6 నెలల 6 వారాలు లేదా 222 రోజులు

★ జిల్లా న్యాయమూర్తులను నియామకం చేసేది ఎవరు? – హైకోర్టు సలహా మేరకు గవర్నర్ నియామకం చేస్తాడు

★ రాష్ట్ర శాంతిభద్రతలకి సంబంధించిన నివేదికను గవర్నర్ ఎన్ని రోజులకు ఒకసారి రాష్ట్రపతికి పంపుతాడు? – ప్రతి 15 రోజులకు ఒకసారి

★ గవర్నర్ యొక్క ప్రత్యేక బాధ్యతలను గూర్చి తెలిపే ప్రకరణం? – 371వ ప్రకరణ (రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు)

★ ఆంధ్రరాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ తొలిగవర్నర్? – సి.ఎం. త్రివేది

★ ఆంధ్రప్రదేశ్ తొలి మహిళా గవర్నర్? – శారదా ముఖర్జీ

★ తెలంగాణ తొలి గవర్నర్? – ఎల్. నరసింహన్

## ముఖ్యమంత్రి - మంత్రిమండలి

★ రాష్ట్రంలో వాస్తవంగా కార్యనిర్వాహక అధికారాలు చెలాయించేది? – రాష్ట్ర ముఖ్యమంత్రి

★ మంత్రులు వ్యక్తిగతంగా ఎవరికి బాధ్యత వహిస్తారు? – గవర్నర్‌కు

★ మంత్రులు సమిష్టిగా ఎవరికి బాధ్యత వహిస్తారు? – రాష్ట్ర విధాన సభకు

★ మంత్రి మండలి సంఖ్య రాష్ట్ర విధాన సభలోని మొత్తం సభ్యులలో 15%కి మించరాదని చెప్పే రాజ్యాంగ సవరణ? – 91వ రాజ్యాంగ సవరణ

★ మంత్రిమండలి కనిష్ట సభ్యుల సంఖ్య ఎంత? – 12 మంది

★ రాజ్యాంగం ప్రకారం మంత్రులందరూ...? – సమానులే

★ పాలనా సౌలభ్యం కోసం మంత్రులను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

– 3 రకాలు 1) క్యాబినెట్ మంత్రులు, 2) సహాయ మంత్రులు 3) ఉప మంత్రులు

★ మంత్రిగా నియమించబడిన వ్యక్తి శాసనసభ్యుడు కాకపోతే ఎన్ని నెలల్లో అతడు శాసనసభకి ఎన్నిక కావాలి? – 6 నెలలలో

★ ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు? – 1) టంగుటూరి ప్రకాశం పంతులు 2) బెజవాడ గోపాల రెడ్డి

★ ఆంధ్రరాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి? – నీలం సంజీవరెడ్డి

★ హైదరాబాద్ రాష్ట్ర మొదటి, చివరి ముఖ్యమంత్రి? – బూర్గుల రామకృష్ణారావు

★ మొదటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి? – నీలం సంజీవరెడ్డి

★ ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి? దామోదరం సంజీవయ్య

★ విధానపరిషత్‌లో సభ్యుడిగా ఉండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన వారు? – భవనం వెంకట్రాం, కె. రోశయ్య

★ ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసినవారు? – నాదెళ్ళ భాస్కరరావు

★ ఆంధ్రప్రదేశ్‌లో అతి ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా పనిచేసినవారు? – నారా చంద్రబాబునాయుడు

★ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి – కె. చంద్రశేఖర్‌రావు

★ తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రులు – మహమ్మద్ అలీ, రాజయ్య

★ దేశంలో అతి ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా పనిచేసింది? – జ్యోతిబసు

★ దేశంలో అతి తక్కువకాలం ముఖ్యమంత్రిగా పనిచేసింది? – జగదాంబికా పాల్

★ దేశంలో మొదటి మహిళా ముఖ్యమంత్రి? – సుచేత కృపలాని

## రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ

★ రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ అంటే? – గవర్నర్+విధానసభ+ విధాన పరిషత్
★ విధానపరిషత్‌ను ఏర్పాటు చేసే లేదా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది? – పార్లమెంటుకు
★ ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా విధానపరిషత్ ప్రారంభమయింది? –1958 జులై 7న నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు
★ ఆంధ్రప్రదేశ్‌లో విధానపరిషత్‌ను ఎప్పుడు రద్దుచేశారు? – 1985లో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు
★ ఆంధ్రప్రదేశ్‌లో విధానపరిషత్ తిరిగి ఎప్పుడు పునరుద్ధరించబడింది? – 2007లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు
★ ప్రస్తుతం దేశంలో ఎన్ని రాష్ట్రాలలో విధానపరిషత్‌లు ఉన్నాయి? – 7 రాష్ట్రాలలో
★ ఏ ఏ రాష్ట్రాలలో విదానపరిషత్‌లు ఉన్నాయి? – ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, జమ్ము కాశ్మీర్
★ దేశంలో 6 సం॥ పదవీకాలం ఉన్న విధానసభ ఏది? – జమ్మూ కాశ్మీర్ విధానసభ
★ విధానసభ కనీస సభ్యుల సంఖ్య ఎంత? – 60 మంది (చిన్న రాష్ట్రాలకు మినహాయింపు ఉంది)
★ విధానసభ గరిష్ట సభ్యుల సంఖ్య ఎంత? – 500 మంది
★ దేశంలో అత్యధిక అసెంబ్లీ స్థానాలు కల్గిన రాష్ట్రం? – ఉత్తరప్రదేశ్
★ భారతదేశంలో తొలి మహిళా స్పీకర్? – షానోదేవి (హర్యానా)
★ విధానపరిషత్ సభ్యుల పదవీకాలం? – 6 సంవత్సరాలు
★ విదాన పరిషత్ కనీస సభ్యుల సంఖ్య? – 40 (జమ్ముకాశ్మీర్‌కు మినహాయింపు
★ విధానపరిషత్ గరిష్ట సభ్యుల సంఖ్య ఎంత? – ఆ రాష్ట్ర విదానసభ సభ్యులలో 1/3వంతు మంది సభ్యులకు మించకుండా
★ ఆంధ్రప్రదేశ్ విధానపరిషత్‌కు మొదటి అధ్యక్షుడు? – మాడపాటి హనుమంతరావు
★ రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ సంవత్సరానికి ఎన్నిసార్లు సమావేశమవుతుంది? – 3 సార్లు
★ విధానసభ, విధాన పరిషత్‌లలో కోరం ఎంత? సభలో 1/10 వంతుమంది
★ ఏ ప్రకరణం ప్రకారం గవర్నర్ ఆర్డినెన్సులు జారీచేస్తాడు? – 213వ ప్రకరణం ప్రకారం
★ విదానసభలో ఆర్థిక బిల్లులను ఎవరి పూర్వానుమతితో ప్రవేశ పెట్టాలి? – గవర్నర్ పూర్వానుమతితో

**రాష్ట్రాల శాసనసభలు – సభ్యుల సంఖ్య**

**శాసనసభా మరియు మండలి స్థానాలు**

| రాష్ట్రం | శాసనసభ | శాసనమండలి | రాష్ట్రం | శాసనసభ | శాసనమండలి |
|---|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 175 | 50 | మేఘాలయ | 60 | – |
| అరుణాచల్ ప్రదేశ్ | 60 | – | మిజోరం | 40 | – |
| అస్సాం | 126 | – | నాగాలాండ్ | 60 | – |
| బీహార్ | 243 | 76 | ఒరిస్సా | 147 | – |
| ఛత్తీస్‌ఘర్ | 90 | – | పంజాబ్ | 117 | – |
| గోవా | 40 | – | రాజస్థాన్ | 200 | – |
| గుజరాత్ | 182 | – | సిక్కిం | 32 | – |
| హర్యానా | 90 | – | తమిళనాడు | 234 | – |
| హిమాచల్‌ప్రదేశ్ | 68 | – | తెలంగాణా | 119 | 40 |
| జమ్ముకాశ్మీర్ | 76 | 36 | త్రిపుర | 60 | – |
| జార్ఖండ్ | 81 | – | ఉత్తరాఖండ్ | 70 | – |
| కర్నాటక | 224 | 67 | ఉత్తరప్రదేశ్ | 403 | 99 |
| కేరళ | 140 | – | పశ్చిమబెంగాల్ | 294 | – |
| మధ్యప్రదేశ్ | 230 | – | ఢిల్లీ | 70 | – |
| మహారాష్ట్ర | 288 | 78 | పాండిచ్చేరి (కేంద్రపాలిత ప్రాంతం) | 30 | – |
| మణిపూర్ | 60 | – | | | |

## రాష్ట్ర హైకోర్టులు

**భారత దేశములో మొత్తం హైకోర్టుల సంఖ్య - 24**

కేంద్రపాలిత ప్రాంతంలో న్యూఢిల్లీకి మాత్రమే ప్రత్యేక హైకోర్టు ఉంది.

| క్ర.సం. | హైకోర్టు పేరు | ప్రాదేశిక అధికార పరిధి | ఉన్న నగరం | బెంచ్(లు) |
|---|---|---|---|---|
| 1. | అలహాబాద్ | ఉత్తరప్రదేశ్ | అలహాబాద్ | లక్నో |
| 2. | హైదరాబాద్ | ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ | హైదరాబాద్ | – – |
| 3. | ముంబయి | మహారాష్ట్ర, గోవా దాద్రా, నగరేహవేలీ డయ్యూ, డామన్ | ముంబయి, | నాగ్‌పూర్, పనాజీ ఔరంగాబాద్ |
| 4. | కోల్‌కతా | పశ్చిమ బెంగాల్, అండమాన్, నికోబార్ దీవులు | కోల్‌కతా | పోర్ట్ బ్లెయిర్ |
| 5. | ఛత్తీస్‌ఘర్ | ఛత్తీస్‌ఘర్ | బిలాస్‌పూర్ | – – |
| 6. | ఢిల్లీ | ఢిల్లీ | న్యూఢిల్లీ | – – |
| 7. | గౌహతి | అస్సాం,నాగాలాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్ | గౌహతి | కోహిమా, ఐజ్వాల్ |
| 8. | మణిపూర్ | మణిపూర్ | ఇంఫాల్ | – – |
| 9. | మేఘాలయ | మేఘాలయ | షిల్లాంగ్ | – – |
| 10. | త్రిపుర | త్రిపుర | అగర్తలా | – – |
| 11. | గుజరాత్ | గుజరాత్ | అహ్మదాబాద్ | – – |
| 12. | హిమాచల్ ప్రదేశ్ | హిమాచల్ ప్రదేశ్ | సిమ్లా | – – |
| 13. | జమ్మూ కాశ్మీర్ | జమ్మూ కాశ్మీర్ | శ్రీనగర్, జమ్మూ | – – |
| 14. | జార్ఖండ్ | జార్ఖండ్ | రాంచి | – – |
| 15. | కర్ణాటక | కర్ణాటక | బెంగుళూరు | – – |
| 16. | కేరళ | కేరళ, లక్షద్వీపాలు | ఎర్నాకుళం | – – |
| 17. | మధ్యప్రదేశ్ | మధ్యప్రదేశ్ | జబల్‌పూర్ | గ్వాలియర్, ఇండోర్ |
| 18. | మద్రాసు | తమిళనాడు, పాండిచ్చేరి | చెన్నై | – – |
| 19. | ఒరిస్సా | ఒరిస్సా | కటక్ | – – |
| 20. | పాట్నా | బీహార్ | పాట్నా | – – |
| 21. | పంజాబ్, హర్యానా | పంజాబ్, హర్యానా, | ఛండీఘర్ | – – |
| 22. | రాజస్థాన్ | రాజస్థాన్ | జోథ్‌పూర్ | జైపూర్ |
| 23. | సిక్కిం | సిక్కిం | గాంగ్‌టక్ | – – |
| 24. | ఉత్తరాఖండ్ | ఉత్తరాఖండ్ | నైనిటాల్ | – – |

# భారత సమాఖ్య - కేంద్ర రాష్ట్ర సంబంధాలు

★ సమాఖ్య వ్యవస్థ ముఖ్యలక్షణం – కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార విభజన

★ సమాఖ్య అనే పదం భారత రాజ్యాంగంలో ఉపయోగించబడిందా? – ఉపయోగించబడలేదు

★ కేంద్ర రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలను గురించి తెలిపే ప్రకరణలు ఏవి? – 245 నుండి 255 వరకు గల ప్రకరణలు

★ కేంద్ర రాష్ట్రాల మధ్య పరిపాలనా సంబంధాలను గురించి తెలిపే ప్రకరణలు –256 నుండి 263 వరకు గల ప్రకరణలు

★ కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను గురించి తెలిపే ప్రకరణలు ఏవి? –264 నుండి 300 వరకు గల ప్రకరణలు

★ కేంద్ర రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలు రాజ్యాంగంలో ఎన్నవ భాగంలో వివరించ బడ్డాయి –11వ భాగంలో

★ పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల చట్టాల పరిధిని గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 245వ ప్రకరణ

★ కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజనను గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 246వ ప్రకరణ

★ అవశిష్టాధికారాలను గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 248వ ప్రకరణ

★ రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు చట్టం చేయవచ్చని తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 249వ ప్రకరణ

★ జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు చట్టం చేయవచ్చని తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 250వ ప్రకరణ

★ భారత ప్రభుత్వం ఒక ఒప్పందం ద్వారా భారతదేశం బయట ఉన్న భూభాగాల పరిపాలనను చేపట్టవచ్చని తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 260వ ప్రకరణ

★ అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదాల్ని పరిష్కరించడానికి పార్లమెంట్ ప్రత్యేక ట్రిబ్యునళ్ళను ఏర్పాటు చెయ్యవచ్చని తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 262వ ప్రకరణ

★ పార్లమెంట్ అంతర్ రాష్ట్ర నదీజలాల చట్టాన్ని ఎప్పుడు రూపొందించింది? – 1956లో

★ భారత రాష్ట్రపతి ఒక అంతర్ రాష్ట్ర మండలిని ఏర్పాటు చెయ్యవచ్చని తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 263వ ప్రకరణ

★ అంతర్ రాష్ట్ర మండలికి అధ్యక్షత వహించేదెవరు? – ప్రధానమంత్రి

★ అంతర్ రాష్ట్ర మండలిని ఎప్పుడు ఏర్పాటు చేశారు? – 1990లో

★ అవశిష్ట పన్నులకి ఉదాహరణ? – బహుమతి పన్ను, సంపదపన్ను, వ్యయపన్ను

★ కేంద్ర, రాష్ట్ర సంఘటిత నిధులను గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? –266వ ప్రకరణ

★ కేంద్ర, రాష్ట్ర అగంతుక నిధులను గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 267వ ప్రకరణ

★ 1966లో ఏర్పాటు చేసిన పరిపాలనా సంస్కరణ సంఘానికి అధ్యక్షత వహించింది ఎవరు? – మొరార్జీ దేశాయ్

★ మొరార్జీ దేశాయ్ రాజీనామా చెయ్యడంతో పరిపాలనా సంస్కరణల సంఘానికి అధ్యక్షత వహించింది ఎవరు? – కె. హనుమంతయ్య

★ కేంద్ర, రాష్ట్ర సంబంధాల అధ్యయనం కొరకు రాజమన్నార్ కమిటీని నియమించిన రాష్ట్ర ప్రభుత్వం ఏది? – తమిళనాడు ప్రభుత్వం

★ కేంద్ర ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర సంబంధాల అధ్యయనం కొరకు సర్కారియా కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేసింది? – 1983లో

★ సర్కారియా కమిషన్ తన నివేదికను ఎప్పుడు సమర్పించింది? – 1987 అక్టోబర్ 27

★ కేంద్రప్రభుత్వం కేంద్ర రాష్ట్ర సంబంధాల అధ్యయనం కొరకు మదన్‌మోహన్ పూంచి కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేసింది? – 2007 ఏప్రిల్

★ 2005లో ఎవరి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం రెండవ పరిపాలనా సంస్కరణల సంఘాన్ని ఏర్పాటు చేసింది? – వీరప్ప మొయిలీ అధ్యక్షతన

★ భారత రాజ్యాంగాన్ని అర్ధ సమాఖ్యగా వర్ణించింది ఎవరు? – కె.సి. వేర్

★ భారత సమాఖ్యను సహకార సమాఖ్యగా వర్ణించింది ఎవరు? – గ్రాన్‌విల్ ఆస్టిన్

★ భారత సమాఖ్యను 'Bargaining Federaion'గా అభివర్ణించింది ఎవరు? –మారిస్ జోన్స్

★ ఇప్పటివరకు దేశంలో ఎన్ని అంతర్‌రాష్ట్ర నదీ జలాల ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేశారు? – ఆరు

★ కృష్ణా నదీజలాల వివాదం ఏ ఏ రాష్ట్రాల మధ్య తలెత్తింది? –మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

★ గోదావరి నదీజలాల వివాదం ఏ ఏ రాష్ట్రాల మధ్య తలెత్తింది? –మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్

★ ఏ ప్రధానమంత్రి కాలంలో అంతర్ రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది? – వి.పి. సింగ్

★ అంతర్ రాష్ట్ర వ్యాపార వాణిజ్య సంబంధాల గురించి ఏ ప్రకరణలు తెలియజేస్తున్నాయి? – 301 నుండి 307 వరకు గల ప్రకరణలు

★ దేశాన్ని మొత్తం ఎన్ని జోన్లుగా విభజించడం జరిగింది? – ఐదు జోన్లు

| కౌన్సిల్ పేరు | రాజధాని | సభ్యులు |
|---|---|---|
| ఉత్తర ప్రాంతీయ మండలి | కొత్త ఢిల్లీ | జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఛండీఘర్, ఢిల్లీ |
| మధ్య ప్రాంతీయ మండలి | అలహాబాద్ | ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్ |
| తూర్పు ప్రాంతీయ మండలి | కోల్‌కతా | బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, సిక్కిం |
| పశ్చిమ ప్రాంతీయ మండలి | ముంబయి | గుజరాత్, మహారాష్ట్ర, గోవా, దాద్రా, నగర్ హవేలీ, డామన్ డయ్యూ |
| దక్షిణ ప్రాంతీయ మండలి | చెన్నై | ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి |
| ఈశాన్య రాష్ట్రాల మండలి(1971) | – | అస్సాం, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, మిజొరాం |

## స్థానిక ప్రభుత్వాలు - పంచాయితీరాజ్ వ్యవస్థ

★ స్థానిక సంస్థల పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు? – లార్డ్ రిప్పన్

★ ఏ రాజ్యాంగ ప్రకరణ పంచాయితీరాజ్ సంస్థల్ని ఏర్పాటు చెయ్యాలని పేర్కొంటున్నది? – 40వ ప్రకరణ

★ సమాజాభివృద్ధి పథకాన్ని 1952లో ఎవరి సలహాపై ప్రవేశపెట్టారు? వి. టి. కృష్ణమాచారి

★ సమాజాభివృద్ధి పథకంలో భాగంగా జాతీయ విస్తరణ పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు? – 1953లో

★ సమాజాభివృద్ధి పథకం, జాతీయ విస్తరణ పథకాల పనితీరుని పరిశీలించడానికి బల్వంత్‌రాయ్ మెహతా కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు? – 1957లో

★ బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఎన్నంచెల పంచాయతీరాజ్ వ్యవస్థని సిఫార్సు చేసింది? – మూడంచెల

★ బల్వంత్‌రాయ్ మెహతా సిఫార్సు చేసిన మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థలు ఏవి? – గ్రామ పంచాయితీ, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్

★ దేశంలో మొట్టమొదటి సారిగా పంచాయితీరాజ్ వ్యవస్థని ఎక్కడ ప్రవేశపెట్టారు? – 1959లో రాజస్థాన్‌లో నాగౌర్ జిల్లాలో

★ ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థని ప్రవేశపెట్టారు? – 1959 నవంబర్ 1న మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్‌లో

★ మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ పనితీరును సమీక్షించడానికి అశోక్ మెహతా కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు – 1978లో

★ అశోక్ మెహతా కమిటీ ఏ ప్రధాని కాలంలో ఏర్పాటు చెయ్యబడింది? –మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్నప్పుడు

★ అశోక్ మెహతా కమిటి ఎప్పుడు తన నివేదికను సమర్పించింది? – 1978లో

★ అశోక్ మెహతా కమిటి ఎన్నంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను సిఫార్సు చేసింది – రెండంచల పంచాయితీరాజ్ వ్యవస్థను

★ రాజకీయ పార్టీలు అధికారికంగా పంచాయితీ ఎన్నికలలో పాల్గొనాలని ఏ కమిటీ సిఫార్సు చేసింది? – అశోక్ మెహతా కమిటీ

★ గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనపై సిఫార్సులు చెయ్యడానికి జి.వి.కె.రావు కమిటీని 1985లో ఎవరు ఏర్పాటు చేశారు? – ప్రణాళికా సంఘం

★ పంచాయితీరాజ్ వ్యవస్థల పనితీరును అధ్యయనం చెయ్యడానికి 1986లో ఎల్. ఎమ్. సింఘ్వీ కమిటీని ఎవరు ఏర్పాటు చేశారు? – రాజీవ్ గాంధీ ప్రభుత్వం

★ పంచాయితీలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలని సిఫార్సు చేసిన కమిటి? – ఎల్. ఎం. సింఘ్వీ కమిటీ

★ న్యాయ పంచాయితీలను ఏర్పాటు చెయ్యాలని ఏ కమిటీ సిఫార్సు చేసింది? – ఎల్. ఎం. సింఘ్వీ కమిటి

★ ఏ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించబడింది? – 73వ రాజ్యాంగ సవరణ

★ ఎవరు ప్రధానిగా ఉన్న కాలంలో 73వ రాజ్యాంగ సవరణ జరిగింది? –1992లో పి.వి. నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు

★ 73వ రాజ్యాంగ సవరణ ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది? – 1993 ఏప్రిల్ 24 నుండి

★ పంచాయితీరాజ్ సంస్థలను రాజ్యాంగంలోని ఎన్నవ భాగంలో చేర్చారు? – 9వ భాగంలో

★ రాజ్యాంగంలోని ఏ ప్రకరణలు పంచాయితీరాజ్ సంస్థలను గూర్చి వివరిస్తాయి? –243 ఎ నుండి 243 ఓ వరకు గల ప్రకరణలు

★ గ్రామ సభ ఏర్పాటుని గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ – 243 ఎ

★ పంచాయితీ సంస్థలలో రిజర్వేషన్ల గురించి తెలిపే ప్రకరణ – 243 డి

★ పంచాయితీ సంస్థలకు ఎన్ని రకాల విధులు బదలాయించబడ్డాయి? – 29 రకాల విధులు

★ రాజ్యాంగంలోని ఎన్నవ షెడ్యూలులో పంచాయితీ సంస్థల విధులు పేర్కొనబడ్డాయి? – 11వ షెడ్యూల్‌లో

★ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ గూర్చి తెలిపే రాజ్యాంగ ప్రకరణ – 243 ఐ

★ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటుని గూర్చి తెలిపే రాజ్యాంగ ప్రకరణ – 243 కె

## పట్టణ, నగర పాలక సంస్థలు

★ దేశంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చెయ్యబడిన మున్సిపల్ కార్పొరేషన్ ఏది? – మద్రాస్ మున్సిపల్ కార్పొరేషన్ 1687

★ పటణ స్థానిక ప్రభుత్వాలకు ఎన్నవ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు? – 74వ రాజ్యాంగ సవరణ ద్వారా

★ 74వ రాజ్యాంగ సవరణ ఎప్పటినుండి అమలులోకి వచ్చింది? – 1993 జూన్ 1వ తేది నుండి

★ పట్టణ స్థానిక ప్రభుత్వాలను గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణలు 243P నుండి 243ZG వరకు

★ మున్సిపాలిటీల నిర్మాణం మరియు ఎన్నికల గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ – 243 ఆర్

★ మున్సిపాలిటీలలో రిజర్వేషన్లు గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ – 243 టి

★ మున్సిపాలిటీల యొక్క అధికార విధులు రాజ్యాంగంలోని ఎన్నవ షెడ్యూల్‌లో చెప్పబడ్డాయి? – 12వ షెడ్యూల్‌లో

★ మున్సిపాలిటీలకు మొత్తం ఎన్నిరకాల అధికార విధులు బదిలీ చెయ్యబడ్డాయి? – 18 రకాల అధికార విధులు

★ జిల్లా ప్రణాళికా కమిటీ ఏర్పాటు గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది? – 243 ZD

★ నోటిఫైడ్ ఏరియా కమిటీలలో సభ్యులను.... – ప్రభుత్వం నామినేట్ చేస్తుంది

★ నోటిఫైడ్ ఏరియా కమిటీ అంటే? –భవిష్యత్ అవసరాలను దృష్టి ముందుంచుకొని ఏర్పాటు చేయబడిన ప్రాంతం

★ కంటోన్మెంట్ బోర్డుకి ఎవరు అధ్యక్షత వహిస్తారు? – ఆ ప్రాంత మిలిటరీ ఆఫీసరు

★ పెద్ద పారిశ్రామిక వాడలలో ఉద్యోగులకు పౌర సదుపాయాల కల్పనకు ఏర్పాటు చెయ్యబడేవి? –టౌన్‌షిప్స్

★ పోర్ట్‌ట్రస్ట్ ఛైర్మన్‌ను ఎవరు నియమిస్తారు? – కేంద్రం నియమిస్తుంది

★ నగర పంచాయితీని ఏర్పాటు చెయ్యడానికి ఉండవలసిన జనాభా? – 5 వేల నుండి 20 వేలవరకు

★ మున్సిపాలిటీలలో గ్రేడ్–1 మున్సిపాలిటీని ఎలా నిర్ధారిస్తారు? – సంవత్సర ఆదాయం రెండు నుండి మూడు కోట్ల మధ్య ఉంటే

★ గ్రేడ్–2 మున్సిపాలిటీ వార్షిక ఆదాయం ఎంత? – ఒకటి నుండి రెండు కోట్ల మధ్య

★ గ్రేడ్–3 మున్సిపాలిటీ వార్షిక ఆదాయం ఎంత? – కోటి రూపాయలలోపు

★ సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీ వార్షిక ఆదాయం ఎంత ఉంటుంది? 4 కోట్లకు పైబడి ఉంటుంది

★ మున్సిపల్ కార్పొరేషన్‌లో జనాభా ఎంత ఉండాలి? – 3 లక్షలకు పైబడి

★ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క వార్షికాదాయం ఎంత ఉండాలి? – కోటి రూపాయలకు పైబడి

## రాజ్యాంగ సవరణ పద్ధతి

★ రాజ్యాంగ సవరణా విధానం గురించి రాజ్యాంగంలో ఎన్నవ భాగంలో వివరించబడింది? – 20వ భాగంలో

★ ఏ ప్రకరణ రాజ్యాంగ సవరణా విధానాన్ని గురించి వివరించుచున్నది? 368వ ప్రకరణ

★ రాజ్యాంగ సవరణ విధానాలు ఎన్నివిధాలు? – 3 విధాలు

★ సాధారణ మెజారిటీ అనగా? –సభకు హాజరై ఓటు వేసిన వారిలో సగానికంటే ఎక్కువ ఉండాలి.

★ సాధారణ మెజారిటీ ద్వారా రాజ్యాంగ సవరణ అనేది ప్రకరణ 368 క్రిందకి వస్తుందా? – రాదు

★ ప్రత్యేక మెజారిటీ అంటే ఏమిటి? – ఉభయసభలలో హాజరై ఓటు వేసిన వారిలో 2/3వ వంతు మెజారిటీని సాధించడం

★ ప్రత్యేక మెజారిటీతో రాజ్యాంగ సవరణ అనేది ప్రకరణ 368 క్రిందకి వస్తుందా? – వస్తుంది

★ ప్రాథమిక హక్కులకు సవరణ చెయ్యాలంటే ఏ రాజ్యాంగ సవరణా పద్ధతి అవసరం? – ప్రత్యేక మెజారిటీతో రాజ్యాంగాన్ని సవరించాలి

## ముఖ్యమైన రాజ్యాంగ సవరణలు

| | | |
|---|---|---|
| 1వ సవరణ | : | ఈ సవరణ భూ సంస్కరణలకి స్థిరమైన రూపాన్ని ఇచ్చింది |
| 6వ సవరణ | : | ఏడవ షెడ్యూల్‌లోని కేంద్ర జాబితాలో అంతర్ రాష్ట్ర వాణిజ్యానికి సంబంధించిన పన్నులు చేర్చబడినవి |
| 7వ సవరణ | : | ఈ సవరణలో భాగంగా రెండు కన్నా ఎక్కువ రాష్ట్రాలకు ఒకే గవర్నర్ ఏర్పాటు చెయ్యడానికి వీలు కలిగింది. |
| 12వ సవరణ | : | గోవా, డయ్యూ, డామన్‌లు కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించబడ్డాయి. |
| 13వ సవరణ | : | నాగాలాండ్‌ను 16వ రాష్ట్రంగా ప్రకటించారు. |
| 15వ సవరణ | : | హైకోర్టు జడ్జీల పదవీ విరమణ వయస్సు 60 నుండి 62కి పెంచబడింది |
| 21వ సవరణ | : | సింధీ భాషకి రాజ్యాంగ గుర్తింపు ఇవ్వబడింది |
| 26వ సవరణ | : | ఈ సవరణ ప్రకారం రాజ భరణాలు రద్దు చేయబడ్డాయి |
| 28వ సవరణ | : | సివిల్ సర్వీస్ అధికారులకున్న ప్రత్యేక హక్కులు తొలగించబడ్డాయి. |
| 31వ సవరణ | : | లోక్ సభ సభ్యుల సంఖ్య 525 నుండి 545కి పెంచబడింది |
| 36వ సవరణ | : | సిక్కింకి ప్రత్యేక రాష్ట్ర హోదా |
| 42వ సవరణ | : | ఈ సవరణ మిని రాజ్యాంగంగా అభివర్ణించబడింది. 6 ఎ, 14 ఎ అనే నూతన భాగాలు చేర్చబడ్డాయి ప్రవేశిక సవరించబడింది. ట్రిబ్యునళ్ళు ఏర్పాటుకి అవకాశం కల్పించింది |

| | | |
|---|---|---|
| 44వ సవరణ | : | 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలో ఏర్పడ్డ లోటు పాట్లను సరిదిద్దే ప్రయత్నం జరిగింది. ఆస్తిహక్కును ప్రాథమిక హక్కుల నుండి తొలగించారు. |
| 52వ సవరణ | : | పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం చేయబడింది |
| 53వ సవరణ | : | మిజోరాం 23వ రాష్ట్రంగా ఏర్పాటయింది |
| 55వ సవరణ | : | అరుణాచల్ ప్రదేశ్ 24వ రాష్ట్రంగా అవతరించింది |
| 56వ సవరణ | : | గోవా 25వ రాష్ట్రంగా అవతరించింది |
| 61వ సవరణ | : | ఓటుహక్కు వయోపరిమితిని 21 సం॥ నుండి 18 సం॥కి తగ్గించబడింది |
| 65వ సవరణ | : | జాతీయ ఎస్.సి., ఎస్.టి. కమిషన్ ఏర్పాటు |
| 71వ సవరణ | : | కొంకణి, మణిపురి, నేపాలీ భాషలకు రాజ్యాంగ హోదా కల్పించబడింది. |
| 73వ సవరణ | : | పంచాయితీరాజ్ వ్యవస్థల ఏర్పాటు |
| 74వ సవరణ | : | నగర పాలక సంస్థల ఏర్పాటు |
| 77వ సవరణ | : | ఎస్.సి, ఎస్.టి.లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు |
| 86వ సవరణ | : | 6 నుండి 14 సం॥ మధ్య ఉన్న పిల్లలకి ఉచిత నిర్బంధ విద్య |
| 89వ సవరణ | : | ఎస్.టిలకు ప్రత్యేకంగా జాతీయ కమిషన్ ఏర్పాటు |
| 91వ సవరణ | : | కేంద్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్యలో 15% కి మించరాదు. అయితే మంత్రివర్గ సభ్యుల సంఖ్య 12కి తగ్గరాదు. |
| 92వ సవరణ | : | బోడో, డోంగ్రి, మైథిలి, సంతాలి భాషలకి రాజ్యాంగ హోదా |
| 93వ సవరణ | : | వెనుకబడిన తరుగతుల పౌరులు లేదా ఎస్.సి, ఎస్.టిలకు విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం చట్టం ద్వారా ప్రవేశాలకు వెసలుబాటు కల్పించుటకు |
| 94వ సవరణ | : | సవరణకు ముందున్న నిబంధన ప్రకారం బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో గిరిజనుల సంక్షేమ వ్యవహారాలు చూడడడానికి మంత్రిని నియమించవలసి ఉంది. అయితే, గణనీయమైన గిరిజన జనాభాతో కూడిన కొత్త రాష్ట్రాలు ఏర్పాటయ్యాక, ఈ సవరణతో రాష్ట్రాల జాబితా నుండి బీహార్‌ను తొలగించి చత్తీస్‌గఢ్, జార్ఖండ్ పేర్లను చేర్చారు. |
| 95వ సవరణ | : | షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు లోక్‌సభ, శాసనసభలో రిజర్వేషన్ స్థానాలు 2020 వరకు పొడిగింపు |
| 96వ సవరణ | : | 8వ షెడ్యూల్‌లో ఒరియా పేరున ఒడియాగా మార్పు |
| 97వ సవరణ | : | సహకార సంఘాలను ప్రజలు స్వేచ్ఛగా ఏర్పాటు చేసుకొని ప్రజాస్వామ్యం పద్ధతిలో నిర్వహించుకోవడానికి, జవాబుదారితనానికి |
| 98వ సవరణ | : | హైదరాబాద్ నుండి కర్నాటకకు బదిలీకాబడిన ప్రాంతాల అభివృద్ధికి గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలు |
| 100వ సవరణ | : | భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భూ బదలాయింపు |

# జాతీయ షెడ్యూల్డ్ కులాల, తెగల కమీషన్

★ షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపే రాజ్యాంగ ప్రకరణ – ప్రకరణ 338

★ కేంద్ర హోంశాఖ ఒక తీర్మానం ద్వారా ఏ సం.లో ఎస్.సి, ఎస్.టి. కమీషన్‌ను ఏర్పాటు చేసింది? –1978లో

★ ఎస్.సి., ఎస్.టి. కమీషన్‌ను ఎప్పుడు జాతీయ షెడ్యూల్డు కులాల, తెగల కమిషన్‌గా మార్చారు? –1987లో

★ ఏ రాజ్యాంగ సవరణ ద్వారా జాతీయ షెడ్యూల్డ్ కులాల, తెగల కమీషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు? – 65వ రాజ్యాంగ సవరణద్వారా

★ 65వ రాజ్యాంగ సవరణ ఏ సం.లో చెయ్యబడింది? – 1990లో

★ 1992లో ఏర్పడిన జాతీయ షెడ్యూల్డ్ కులాల, తెగల కమిషన్‌కు తొలి అధ్యక్షుడు ఎవరు? – రామ్‌ధాన్

★ జాతీయ షెడ్యూల్డ్ కులాల, తెగల కమీషన్‌ను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా జాతీయ ఎస్.సి. కమీషన్‌గాను మరియు జాతీయ ఎస్.టి. కమీషన్‌గాను విభజించారు? – 89వ రాజ్యాంగ సవరణ ద్వారా

## జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్

★ జాతీయ ఎస్.సి. కమిషన్ సభ్యుల అర్హతలను నిర్ణయించేది? – రాష్ట్రపతి

★ జాతీయ ఎస్.సి. కమీషన్ సభ్యుల సంఖ్య ఎంత? – 1(ఛైర్మన్) +1(వైస్ ఛైర్మన్)+3(సభ్యులు)

★ జాతీయ ఎస్.సి. కమీషన్ సభ్యుల పదవీకాలం ఎంత? – 3 సం.లు

★ జాతీయ ఎస్.సి. కమీషన్ సభ్యులు తమ రాజీనామాని ఎవరికి సమర్పిస్తారు? – రాష్ట్రపతికి

★ జాతీయ ఎస్.సి. కమీషన్ ప్రధాన విధి? – షెడ్యూల్డ్ కులాలవారికి కల్పించబడిన ప్రత్యేక హక్కులను సంరక్షించడం

★ జాతీయ ఎస్.సి. కమీషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది? – రాష్ట్రపతికి

★ జాతీయ ఎస్.సి. కమీషన్ ఛైర్మన్‌కి ఏ హోదా ఉంటుంది? – కేంద్ర క్యాబినెట్ మంత్రి హోదా

★ జాతీయ ఎస్.సి. కమీషన్‌కు ఎటువంటి న్యాయాధికారాలు ఉంటాయి? – సివిల్ న్యాయస్థానానికుండే అధికారాలు

## జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్

★ ఏ రాజ్యాంగ సవరణ ద్వారా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ ఏర్పడింది? – 89వ రాజ్యాంగ సవరణ ద్వారా

★ ఏ రాజ్యాంగ ప్రకరణ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్‌ను గూర్చి వివరిస్తుంది? – ప్రకరణ 338 (ఎ)

★ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ పదవీకాలం ఎంత? – 3 సం.లు

★ జాతీయ ఎస్.టి. కమీషన్ సభ్యులు తమ రాజీనామా పత్రాన్ని ఎవరికి సమర్పిస్తారు? – రాష్ట్రపతికి

★ జాతీయ ఎస్.టి. కమీషన్‌కు ఎటువంటి న్యాయాధికారాలు ఉంటాయి? – సివిల్ న్యాయస్థానానికి ఉండే అధికారాలు

★ జాతీయ ఎస్.టి. కమీషన్ మొదటి ఛైర్మన్ ఎవరు? – కున్వర్ సింగ్

★ రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి. కమీషన్‌లో ఎంతమంది సభ్యులు ఉంటారు? – 1(ఛైర్మన్)+4(సభ్యులు)

★ రాష్ట్ర.ఎస్.సి., ఎస్.టి., కమీషన్ సభ్యుల నియామకం, తొలగింపు అధికారం ఎవరికి ఉంటుంది? – రాష్ట్ర గవర్నర్‌కు

## జాతీయ మైనారిటీ కమీషన్

★ జాతీయ మైనారిటీ కమీషన్ ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది? – 1978 నుండి

★ ఏ సంవత్సరంలో జాతీయ మైనారిటీ కమీషన్‌ను పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పాటు చేశారు? – 1993లో

★ జాతీయ మైనారిటీ కమీషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణా బిల్లు ఏది? – 103వ రాజ్యాంగ సవరణ బిల్లు

★ జాతీయ మైనారిటీ కమీషన్‌లో సభ్యుల సంఖ్య ఎంత? – 1+1+5

★ జాతీయ మైనారిటీ కమీషన్ మొదటి ఛైర్మన్ ఎవరు? – సర్దార్ అలీ ఖాన్

★ జాతీయ మైనారిటీ కమీషన్ పదవీ కాలం ఎంత? – 3 సం.లు

★ జాతీయ మైనారిటీ కమీషన్ సభ్యుల నియామకం, తొలగింపు అధికారం ఎవరికుంది? – రాష్ట్రపతికి

★ ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర మైనారిటీ కమీషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు? – 1989లో

★ రాష్ట్ర మైనారిటీ కమీషన్ సభ్యుల సంఖ్య ఎంత? – 1+4

★ రాష్ట్ర మైనారిటీ కమీషన్ పదవీ కాలం ఎంత? – 3 సం.లు

★ రాష్ట్ర మైనారిటీ కమీషన్ ఛైర్మన్, సభ్యులను ఎవరు నియమిస్తారు? – రాష్ట్ర గవర్నర్

## జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్

★ వెనుకబడిన తరగతుల స్థితిగతుల అధ్యయనం కొరకు ఏర్పాటు చేసిన మొదటి కమీషన్ ఏది? - కాకా కాలేకర్ కమీషన్ 1953

★ వెనుకబడిన తరగతుల స్థితిగతుల అధ్యయనం కొరకు ఏర్పాటు చేసిన రెండవ కమీషన్ ఏది? - మండల కమీషన్ 1978

★ ఏ సంవత్సరంలో పార్లమెంట్ ఒక చట్టం ద్వారా జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్‌ను ఏర్పాటు చేసింది? 1993లో

★ జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది? 1993 ఏప్రిల్ 2 నుండి

★ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యుల సంఖ్య ఎంత?

- చైర్మన్, మెంబర్ సెక్రెటరి మరియు నలుగురు సభ్యులు

★ జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ సభ్యుల పదవీ కాలం ఎంత? - 3 సం.లు

★ జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్‌కు చైర్మన్‌గా ఎవరు ఉంటారు?

- సుప్రీంకోర్టు/హైకోర్టు మాజీ న్యాయమూర్తి

★ ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు? 1993లో

★ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్‌లో సభ్యుల సంఖ్య ఎంత?

- 1+4

★ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్ సభ్యుల పదవీ కాలం ఎంత?

- 3 సం.లు

★ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్ సభ్యుల నియామకం, తొలగింపు అధికారం ఎవరికి ఉంది? - రాష్ట్ర గవర్నర్‌కు

## జాతీయ మహిళా కమీషన్

★ జాతీయ మహిళా కమీషన్ ఏర్పాటుకి సంబంధించి పార్లమెంట్ చట్టాన్ని ఎప్పుడు చేసింది? - 1990లో

★ జాతీయ మహిళా కమీషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

- 1992లో

★ జాతీయ మహిళా కమీషన్‌లో సభ్యుల సంఖ్య ఎంత? 1+5+1

★ జాతీయ మహిళా కమీషన్ సభ్యుల పదవీకాలం ఎంత?- 3 సం.లు

★ జాతీయ మహిళా కమీషన్ సభ్యుల నియామకం, తొలగింపు అధికారం ఎవరికి ఉంది? - రాష్ట్రపతి

★ జాతీయ మహిళా కమీషన్‌కు ఎటువంటి న్యాయాధికారాలు ఉంటాయి?

- సివిల్ కోర్టుకుండే న్యాయాధికారాలుంటాయి

★ జాతీయ మహిళా కమీషన్ మొట్టమొదటి చైర్మన్ ఎవరు?

- జయంతి పట్నాయక్

★ జాతీయ మహిళా కమీషన్‌కు రెండుసార్లు అధ్యక్షులుగా పనిచేసిన వారు? - గిరిజా వ్యాస్

★ 108వ రాజ్యాంగ సవరణ బిల్లు దేనికి ఉద్దేశించింది?

- చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్లకు సంబంధించింది

## జాతీయ మానవహక్కుల కమిషన్

★ భారతదేశంలో జాతీయ మానవహక్కుల కమీషన్‌ను పార్లమెంట్ ఒక చట్టంద్వారా ఎప్పుడు ఏర్పాటు చేసింది? -1993లో

★ జాతీయ మానవహక్కుల చట్టాన్ని ఏ సం.లో సవరించారు?

- 2006లో

★ జాతీయ మానవహక్కుల కమీషన్‌లో సభ్యుల సంఖ్య ఎంత?- 1+4

★ హోదారీత్యా జాతీయ మానవహక్కుల కమీషన్‌లో సభ్యులుగా ఎవరు ఉంటారు? - జాతీయ మైనారిటీ కమీషన్ చైర్మన్, మహిళా కమీషన్ చైర్మన్, ఎస్.సి, ఎస్.టి. కమీషన్ల చైర్మన్లు

★ జాతీయ మానవహక్కుల కమీషన్ సభ్యులను ఎవరు నియమిస్తారు?

- రాష్ట్రపతి

★ జాతీయ మానవహక్కుల కమీషన్ చైర్మన్‌ని ఎంపిక చేసే కమిటీకి అధ్యక్షత వహించేది ఎవరు? - ప్రధానమంత్రి

★ జాతీయ మానవహక్కుల కమీషన్ సభ్యుల పదవీకాలం ఎంత?

- 5 సం.లు

★ జాతీయ మానవహక్కుల కమీషన్ సభ్యుల పదవీ విరమణ వయస్సు ఎంత? - 70 సం.లు

★ జాతీయ మానవహక్కుల కమీషన్ సభ్యులను ఎలా తొలగిస్తారు?

- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల తొలగింపు విధానంలాగానే

★ జాతీయ మానవహక్కుల కమీషన్ చైర్మన్‌కి ఉండవలసిన అర్హత?

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన వారై ఉండాలి

★ జాతీయ మానవహక్కుల కమీషన్‌కు ఎటువంటి న్యాయాధికారాలు ఉంటాయి? - సివిల్ కోర్టుకు ఉండే అధికారాలుంటాయి

★ జాతీయ మానవహక్కుల కమీషన్ కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది? - న్యూ ఢిల్లీలో

★ కమీషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం తను చేపట్టిన చర్యలను ఎన్ని నెలలలోపు కమీషన్‌కు తెలియజేయాలి?

- 3 నెలలలోపు

★ ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం క్రితం జరిగిన సంఘటనలు జాతీయ మానవ హక్కుల కమీషన్ పరిధిలోకి వస్తాయా?

– కమిషన్ పరిధిలోకి రావు

★ జాతీయ మానవహక్కుల కమీషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది? (రాష్ట్రపతి) కేంద్ర ప్రభుత్వానికి

★ జాతీయ మానవహక్కుల కమీషన్ మొట్టమొదటి చైర్మన్ ఎవరు?

– జస్టిస్ రంగనాధ్ మిశ్రా

★ రాష్ట్ర మానవహక్కుల కమీషన్ సభ్యుల పదవీ కాలం ఎంత?

– 5 సం.లేదా 70 సం.లు నిండిన దాకా ఏది ముందైతే అది

★ రాష్ట్ర మానవహక్కుల చైర్మన్‌కి ఉండవలసిన ప్రధాన అర్హత?

– హైకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి అయి ఉండాలి

★ ఇప్పటి వరకు ఎన్ని రాష్ట్రాలు మానవహక్కుల కమీషన్‌ను ఏర్పాటు చేశాయి? – 18 రాష్ట్రాలు

## రాజ్యాంగపరమైన సంస్థలు
## కేంద్ర ఎన్నికల సంఘం

★ భారత రాజ్యాంగంలో ఎన్నికల గురించి తెలిపే ప్రకరణలు ఏవి?

– 324 నుండి 329 వరకు గల ప్రకరణలు

★ కేంద్ర ఎన్నికల సంఘం నిర్మాణం గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ ఏది?

– ప్రకరణ 324(2)

★ ఎన్నికల కమీషనర్లు ఎవరిచే నియమించబడతారు? – రాష్ట్రపతిచే

★ ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు?

– ఒక ప్రధాన కమీషనర్ మరియు ఇద్దరు ఇతర కమీషనర్లు

★ కేంద్ర ఎన్నికల సంఘం సభ్యుల పదవీ కాలం?

– 6 సం.లు లేదా 65సం.లు నిండిన దాక ఏది ముందైతే అది

★ కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులను ఎలా తొలగించ వచ్చు?

– సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించిన విధంగా

★ స్థానిక సంస్థలకు నిర్వహించే ఎన్నికలు ఏ ఎన్నికల సంఘం పరిధిలోకి వస్తాయి? – రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలోకి

★ భారతదేశ మొట్టమొదటి ప్రధాన ఎన్నికల కమీషనర్

– సుకుమార్ సేన్

## <u>ఎన్నికల సంఘం</u>

**ఇప్పటి వరకు ప్రధాన ఎన్నికల కమీషన్లుగా వ్యవహరించినారు.**

| | పేరు | కాలం | | |
|---|---|---|---|---|
| 1. | సుకుమార్ సేన్ (తొలి ఎన్నికల కమీషనర్) | 1950 | – | 1958 |
| 2. | కె.వి.కె. సుందరం | 1958 | – | 1967 |
| 3. | ఎస్.పి. సేన్ శర్మ | 1967 | – | 1972 |
| 4. | డా ॥ నాగేంద్రసింగ్ | 1972 | – | 1973 |
| 5. | టి .స్వామినాథన్ | 1973 | – | 1977 |
| 6. | ఎస్. ఎల్. షక్దర్ | 1977 | – | 1982 |
| 7. | ఆర్. కె.త్రివేది | 1982 | – | 1985 |
| 8. | ఆర్. ఎ. ఎస్. పేరిశాస్త్రి (తొలి ఆంధ్ర వాసి) | 1986 | – | 1990 |
| 9. | వి.ఎస్.రమాదేవి (తొలిమహిళా ఎన్నికల కమిషనర్. అతి తక్కువకాలం పనిచేశారు. 16 రోజులు) | 1990 | – | 1990 |
| 10. | టి. ఎన్. శేషన్ (ఈయన కాలంలో ఎన్నికల సంఘం (తిసభ్య సంఘంగా మారింది) | 1990 | – | 1996 |
| 11. | ఎం. ఎస్. గిల్ | 1996 | – | 2001 |
| 12. | బె. ఎమ్. లింగ్డో | 2001 | – | 2004 |
| 13. | టి. ఎస్. కృష్ణమూర్తి | 2004 | – | 2005 |
| 14. | బి. బి టాండన్ | 2005 | – | 2006 |
| 15. | ఎన్ గోపాల స్వామి | 2006 | – | 2009 |
| 16. | నవీన్ చావ్లా | 2009 | – | 2010 |
| 17. | ఎస్. వై. ఖురేషి | 2010 | – | 2012 |
| 18. | వి. ఎస్. సంపత్ | 2012 | – | 2015 |
| 19. | ఎం. ఎస్. బ్రహ్మ | 2015 | – | 2015 |
| 20. | నసీమ్ జైదీ | 2015 ఏప్రిల్ నుండి | | |

## ఆర్థిక సంఘం

★ రాజ్యాంగంలోని ఏ ప్రకరణలు ఆర్థిక సంఘం గురించి తెలియజేస్తాయి? – 280, 281వ ప్రకరణలు

★ ఆర్థిక సంఘాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు? – రాష్ట్రపతి

★ ఆర్థిక సంఘాన్ని ఎన్ని సంవత్సరాల కాలపరిమితి కొరకు నియమిస్తారు? – 5 సంవత్సరాల కొరకు

★ ఆర్థిక సంఘం ప్రధాన విధి? – కేంద్ర, రాష్ట్రాల మధ్య పన్నుల ఆదాయాన్ని హేతుబద్ధంగా పంచడం

★ ఆర్థిక సంఘం తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది? – రాష్ట్రపతికి

★ మొదటి ఆర్థిక సంఘం ఛైర్మన్ – కె.సి. నియోగి

## కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

★ భారత రాజ్యాంగంలో ఏ ప్రకరణ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గురించి తెలియజేస్తుంది? – ప్రకరణ 148

★ కాగ్‌చే ఎవరు పదవీ ప్రమాణ స్వీకారం చేయిస్తారు? – రాష్ట్రపతి

★ కాగ్ పదవీ కాలం ఎంత? – 6 సం.లు లేదా 65 సం.లు నిండిన దాకా ఏది ముందైతే అది

★ కాగ్‌గా సాధారణంగా ఎవరిని నియమిస్తారు? – ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీసుకి చెందిన వారిని

**ఇప్పటివరకు ఏర్పాటైన ఆర్థిక సంఘాలు**

| ఆర్థిక సంఘం | ఛైర్మన్ పేరు | ఏర్పాటైన సంవత్సరం | పనిచేసిన కాలం |
|---|---|---|---|
| మొదటి | కె.సి. నియోగి | 1951 | 1952–57 |
| రెండవ | కె. సంతానం | 1956 | 1957–62 |
| మూడవ | ఎ.కె. చందా | 1960 | 1962–66 |
| నాల్గవ | డా॥ రాజమన్నార్ | 1964 | 1966–69 |
| ఐదవ | మహావీర్ త్యాగి | 1968 | 1969–74 |
| ఆరవ | కె. బ్రహ్మానంద రెడ్డి | 1973 | 1974–79 |
| ఏడవ | జె.ఎం. షేలత్ | 1977 | 1979–84 |
| ఎనిమిదవ | వై.బి. చవాన్ | 1982 | 1984–89 |
| తొమ్మిదవ | ఎన్.కె.పి. సాల్వే | 1987 | 1989–95 |
| పదవ | కె.సి. పంత్ | 1992 | 1995–2000 |
| పదకొండవ | ఎ.ఎం. ఖుస్రో | 1998 | 2000–05 |
| పన్నెండవ | డా॥ సి. రంగరాజన్ | 2002 | 2005–10 |
| పదమూడవ | డా॥ కె. విజయ్ ఎల్.కేల్కర్ | 2007 | 2010–15 |
| పధ్నాలుగవ | డా.వై.వి.రెడ్డి | 2013 | 2015–20 |

★ పదవీ విరమణ తరువాత కాగ్ ఎటువంటి పదవులు స్వీకరించవచ్చు? – ఎటువంటి పదవులు స్వీకరించరాదు

★ కాగ్‌ను పదవి నుండి ఎలా తొలగిస్తారు? – సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించిన విధంగా

★ ఏ సంవత్సరంలో అకౌంట్లను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నుండి వేరు చేస్తారు? – 1976లో

★ భారతదేశపు మొదటి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ – నరహరి రావు

★ పార్లమెంటుకు పొడిగింపబడిన చేయిగా ఎవరిని పేర్కొంటారు? – కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

★ కాగ్‌ను భారత రాజ్యాంగంలో అత్యున్నత ముఖ్యమైన అధికారిగా అభివర్ణించింది? – బి.ఆర్. అంబేద్కర్

## అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా

★ ఏ రాజ్యాంగ ప్రకరణ అటార్నీ జనరల్ గురించి తెలియజేస్తుంది? – 76వ ప్రకరణ

★ అటార్నీ జనరల్ ఎవరిచే నియమించబడతాడు? – రాష్ట్రపతిచే

★ అటార్నీ జనరల్‌కు ఉండవలసిన అర్హతలు? – సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉండవలసిన రీతిగా ఉంటాయి

★ అటార్నీ జనరల్ పదవీ కాలం ఎంత? – నిర్ణీత పదవీ కాలం లేదు

★ దేశంలో అత్యున్నత న్యాయాధికారి – అటార్నీ జనరల్

★ పార్లమెంటు చర్చా కార్యక్రమాలకి హాజరు కాగల అధికారం ఉన్న వ్యక్తి?
– అటార్నీ జనరల్

★ భారతదేశపు మొట్టమొదటి అటార్నీ జనరల్? – ఎం.సి. సెతల్‌వాడ్

★ అటార్నీ జనరల్ పదవికి అనుబంధంగా ఉండే న్యాయాధికార పదవి?
– సొలిసిటర్ జనరల్

★ ఏ రాజ్యాంగ ప్రకరణ సొలిసిటర్ జనరల్ గురించి తెలుపుతుంది?
– సొలిసిటర్ జనరల్ రాజ్యాంగ పదవి కాదు

## యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

★ ఏ రాజ్యాంగ ప్రకరణలు యూనియన్ పబ్లిక్ సర్వీస్ గురించి తెలియజేస్తాయి? – 315 నుండి 323 వరకు గల ప్రకరణలు

★ యు.పి.ఎస్.సి. సభ్యుల పదవీకాలం?
– 6 సం.లు లేదా 65 సం.లు నిండిన దాకా

★ యు.పి.ఎస్.సి సభ్యులకు ఉండవలసిన అర్హతలు? – రాజ్యాంగంలో ఎటువంటి అర్హతలు పేర్కొనలేదు

★ యు.పి.ఎస్.సి. సభ్యులను ఎలా తొలగిస్తారు?
– సుప్రీంకోర్టు కమిటీచే విచారణ చేయించి రాష్ట్రపతి తొలగిస్తాడు

★ దేశంలో అత్యున్నత నియామక సంస్థ?
– యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

★ యు.పి.ఎస్.సి. తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?
– రాష్ట్రపతికి

★ యు.పి.ఎస్.సి. పరిధిలోకి రాని ఉద్యోగ నియామకాలు?
– గ్రూప్–సి, గ్రూప్–డి సర్వీసులు

| రాష్ట్రం | 6వ షెడ్యూలు క్రింద ప్రకటించిన గిరిజన ప్రాంతం |
|---|---|
| అసోం | ఉత్తర కచార్ కొండప్రాంత జిల్లా |
| | కర్బి ఆంగ్‌లాంగ్ జిల్లా |
| మేఘాలయ | ఖాసీ కొండప్రాంత జిల్లా |
| | జనితియా కొండప్రాంత జిల్లా |
| | గారో కొండప్రాంత జిల్లా |
| త్రిపుర | త్రిపుర గిరిజన ప్రాంతాల జిల్లా |
| మిజోరం | చక్మా జిల్లా |
| | మారా జిల్లా |
| | లాయి జిల్లా |

**8వ షెడ్యూలు :**

రాజ్యాంగంలోని 8వ షెడ్యూలులో 22 భాషలున్నాయి.

| | | |
|---|---|---|
| 1) అస్సామీ | 2) బెంగాలి | 3) బోడో |
| 4) డోగ్రి | 5) గుజరాతి | 6) హిందీ |
| 7) కన్నడ | 8) కాశ్మీరీ | 9) కొంకణి |
| 10) మైథిలి | 11) మలయాళం | 12) మణిపురి |
| 13) మరాఠి | 14) నేపాలి | 15) ఒరియా |
| 16) పంజాబి | 17) సంస్కృతం | 18) సంథాలి |
| 19) సింధి | 20) తమిళం | 21) తెలుగు |
| 22) ఉర్దూ | | |

**అత్యవసర స్థితిలో ప్రాథమిక హక్కుల నిలిపివేత :**

| *అత్యవసర స్థితి విధించిన కాలం* | *రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా 359వ ప్రకరణ కింద ప్రాథమికహక్కుల అమలు నిరాకరణ* |
|---|---|
| 1962 | 14, 21 ప్రకరణలు |
| 1971 | 14, 21, 22 ప్రకరణలు |

| అత్యవసర స్థితి ప్రకటన | కారణాలు | అత్యవసర కాలం |
|---|---|---|
| మొదటిది | ఈశాన్య ప్రాంతంలో చైనా దురాక్రమణ | 1962 అక్టోబర్ 26 నుంచి 1968 జనవరి 10 వరకు |
| రెండవది | పాకిస్తాన్‌తో యుద్ధం | 1971 డిసెంబర్ 3 నుంచి 1977 మార్చి 21 వరకు |
| మూడవది | 'అంతర్గత అలజడి' | 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకు |